నవతెలంగాణ
మహబూబ్‌నగర్
1
శుక్రవారం 14 ఏప్రిల్ 2023



అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్

మహబూబ్ నగర్ : అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని, ఆయన జీవితం అందరికీ స్ఫూర్తిదాయకమని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బి.రాజేశ్వర్ గౌడ్ అన్నారు. గురువారం జిల్లా కేంద్రం గ్రంథాలయంలో అంబేద్కర్ జీవితంపై కవి సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 14న హైదరాబాద్ భారీ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం పురస్కరించుకుని కవి సమ్మేళనాన్ని నిర్వహించామన్నారు. డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ అధ్యక్షతన కవి సమ్మేళనం నిర్వహించారు. అనంతరం కవులందరికీ శాలువా, మెమెంటోలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లా లైబ్రేరియన్ శ్యాంసుందర్, కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వేంకటేశ్వరరెడ్డి, మాజీ జిల్లా విద్యాశాఖాధికారి డాక్టర్ ఎస్. విజయకుమార్, కె.లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

కురుమ యాదవుల సంఘం మండల అధ్యక్షులుగా శంకర్

నవతెలంగాణ- మిడ్జిల్

కురుమ యాదవ సంఘ మిడ్జిల్ మండల అధ్యక్షులుగా భాగం శంకరయ్యను గురువారం మండల కేంద్రంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవ అధ్యక్షులుగా బిర్లా ఎల్లయ్య యాదవ్, ప్రధాన కార్యదర్శిగా వినోద్ కుమార్ , లక్ష్మయ్య ఉపాధ్యక్షులుగా కృష్ణయ్య, బీర్ల సత్యనారాయణ, బండ శేఖర్, రాజు, కోశాధికారిగా బండ ఈశ్వర్, సంయుక్త కార్యదర్శిగా ఆంజనేయులు, కార్యవర్గ సభ్యులు చంద్రయ్య, మల్లయ్య ,నాగల మల్లయ్య, చంద్రయ్య ,వెంకటయ్య, రాములు, మల్లేష్, శివ ,మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అధ్యక్షులు శంకర్ తెలిపారు.

వంద పడకల ఆస్పత్రి ప్రారంభమెప్పుడో..?

- అత్యాధునిక టెక్నాలజీలో ప్రారంభోత్సవానికి సిద్ధమైన వంద పడకల ఆసుపత్రి
- డయాలసిస్ పేషెంట్లకు ప్రత్యేక ఏర్పాట్లు
- గర్భిణీ మహిళలకు ప్రసూతి వార్డులు
- ఎక్సరే ఫిజియోథెరపీ తదితర ఆధునిక టెక్నాలజీ



నవతెలంగాణ- జడ్చర్ల

దాదాపు రెండు ఎకరాలలో నిర్మిస్తున్న ఈ ఆసుపత్రి జడ్చర్ల నియోజక వర్గానికి తలమానికం కానుందని ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి అంటున్నారు. దాదాపు 30 కోట్ల రూపాయల బడ్జెట్ తో నిర్మిస్తున్న ఆసుపత్రిలో రోగులకు అవసరమైన ప్రతి ఒక్క విభాగం అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. అత్యవసర విభాగం ప్రసూతి విభాగం కార్డియో విభాగం చిన్నారుల చికిత్స ఫిజియోథెరపీ ఎక్రే స్కానింగ్ ఇలా చెప్పుకుంటూ పోతే రోగులకు అవసరమైన ప్రతి ఒక్క ఎక్విప్మెంట్లు ఇక్కడ ఏర్పాటు చేస్తున్నారు. డయాలసిస్ పేషెంట్లకు ప్రత్యేక సదుపాయం : వంద పడకల ఆసుపత్రిలో కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్న రోగులకు డయాలసిస్ చేసేందుకు ప్రత్యేక ఏర్పాట్లను చేస్తున్నారు. మండల పరిధిలో నెలకొల్పిన వెరికో బల్ ట్రక్ కంపెనీ వారి సహకారంతో దాదాపు పది ప్రత్యేక బెడ్లతో పాటు పది మిషనరీలను కూడా ఏర్పాటు చేశారు. ఒక్కరోజులో 30 మంది రోగులకు డయాలసిస్ చేసే విధంగా ఇక్కడ తీర్చిదిద్దుతున్నారు.

త్వరలో ఆసుపత్రి ప్రారంభిస్తాం - ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి



ప్రభుత్వం పేద ప్రజల కొరకు ఎంతో ప్రతిష్టాత్మంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణం దాదాపు పూర్తి కావచ్చింది. జడ్చర్ల మండలంలో ప్రభుత్వ స్థల ప్రభావం వలన ఆసుపత్రి నిర్మాణం కొంత ఆలస్యం కావచ్చింది కానీ అన్ని అంగులతో ఆసుపత్రి నిర్మించడం జరుగుతుంది. ఇదివరకు జిల్లా కేంద్రానికి పరిమితమైన వంద పడకల ఆసుపత్రి ఇప్పుడు నియోజకవర్గంలో కూడా నిర్మిస్తున్నడంతో ఎంతోమంది గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఇది ఉపయోగకరంగా ఉంటుంది. ఇక్కడ ప్రత్యేకంగా అత్యధికమైన సాంకేతికతను వాడుతూ ప్రజలకు సేవలు చేయడం జరుగుతుంది.

జడ్చర్ల నియోజకవర్గ ప్రజలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 100 పడకల ప్రభుత్వాసుపత్రి అత్యాధునిక టెక్నాలజీతో రూపుదిద్దుకొని ప్రారంభోత్సవానికి సిద్ధమైంది. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర మొదటి వైద్య ఆరోగ్య శాఖ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ ఆసుపత్రిలో రోగులకు అవసరమైన చికిత్స కొరకు ఆధునిక టెక్నాలజీ కలిగిన యంత్రాలను ఏర్పాటు చేస్తున్నారు.

ఆసుపత్రితో పేదలకు మేలు జరుగుతుంది



జడ్చర్ల పట్టణంలో నిర్మిస్తున్న వంద పడకల ఆసుపత్రి తో పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది. మాజీ మంత్రి ప్రస్తుత ఎమ్మెల్యే డాక్టర్ లక్ష్మారెడ్డి ప్రత్యేక చొరువతో ఇక్కడ ఆస్పత్రి నిర్మించడం జరుగుతుంది. జడ్చర్ల నియోజకవర్గం 6 మండలాలు ఉన్న నిత్యం ప్రజలు ప్రమాదాలు జరిగిన గుండె సంబంధిత వ్యాధులు వచ్చిన జిల్లా కేంద్రానికి వెళ్లాల్సి వస్తుంది. ఇక్కడ ఆస్పత్రి ప్రారంభమయ్యాక అందరికీ నాణ్యమైన సేవలు అందుబాటులోకి వస్తాయని ఆశిస్తున్నాం.

చైతన్య చౌహాన్ ,9వ వార్డు కౌన్సిలర్

అంబేద్కర్ జయంతిని ఘనంగా జరుపుకుందాం



నవ తెలంగాణ మహబూబ్ నగర్

భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు గారి ఆదేశాల మేరకు ఘనంగా జరుపుకుందామని రాష్ట్ర ఎక్సైజ్ క్రీడలు సాంస్కృతిక సమాచార శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం కళాకారులతో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం హైదరాబాదులో నూతనంగా నిర్మించిన సచివాలయం కు సమీపంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 125 అడుగుల భారీ విగ్రహాన్ని నిర్మించి వారి జయంతి రోజున ఆవిష్కరిస్తున్నా శుభ సందర్భంగా తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు, సాంస్కృతిక శాఖ కళాకారులు ఉత్సాహంగా పాల్గొని ప్రజలను ఉత్తేజ పరచాలని తెలిపారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి జయంతి సందర్భంగా వారి చరిత్రను వారు అన్ని కులాలకు మతాలకు అందించిన సేవలను మరోసారి ప్రజలు స్మరించుకునే విధంగా ప్రజలకు అర్థమయ్యే భాషలో పాటల రూపంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు రాష్ట్రవ్యాప్తంగా కళా ప్రదర్శనలు ఇవ్వాలని రాష్ట్ర మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ ఆదేశించారు. భారత రాజ్యాంగంలో ఆర్టికల్ – 3 ప్రకారం చిన్న రాష్ట్రాల ఏర్పాటు కు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సూచించిన మార్గం ద్వారానే ఉద్యమ నాయకుడు కేసీఆర్ గారి పోరాట పూర్తికి తెలంగాణ రాష్ట్రం కల సహకారమైందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లాలో వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన కళాకారులు పాల్గొన్నారు.

క్రైమ్ కేసుల పరిశోధన త్వరగా పూర్తి చేయాలి



నవ తెలంగాణ - మహబూబ్ నగర్

జిల్లాలో క్రైమ్ కేసుల పరిశోధన తరగతుల పూర్తి చేసి ఎందుకు పోలీస్ సిబ్బంది కృషి చేయాలని జోగులంబ జోన్ డిఐజి జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం కాన్ఫరెన్స్ హాల్ నందు డిఐజ. ఎల్ ఎస్ చౌహన్ ఐపీఎస్ జోన్-7 జోగు లాంబ, జిల్లా ఎస్పీ కె.నరసింహ సిబ్బందికి నేర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఐజి మాట్లాడుతూ గ్రేవ్ క్రైమ్ కేసుల యందు పరిశోధన త్వరితగతిన పూర్తి చేయడంలో శ్రద్ధ వహిం చాలన్నారు.రోడ్డు ప్రమాదల నివారణకు తగు జాగ్రత్తలు తీసుకోవడంవల్ల ఈ నెల రోజులలో రోడ్డు ప్రమాదాలు చాలావరకు తగ్గాయి, ఇదేవిధంగా జాగ్రత్తలు తీసుకొని ప్రజల ప్రాణాలను కాపాడాలని చెప్పారు. వ్యవసాయ అధికారుల సమన్వయంతో నకిలీ విత్తనాల విక్రయం, రవాణా మరియు నిల్వ చేసేవారిపై నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకుని, రైతులకు అసలైన మేలురకం విత్తనాలు అందేటట్లు కృషిచేయమన్నారు. ఈ కార్యక్రమంము నందు అడిషనల్ ఎస్పీలు రాములు , సురేష్ కుమార్, డీఎస్పీలు మహేష్, రమణ రెడ్డి, ఆదినారాయణ, మధు, లక్ష్మణ్, రామారావు, పాల్గొన్నారు.

చీకటి జీవితాలకు కంటి వెలుగు

నవతెలంగాణ- మహమ్మదాబాద్

మండల పరిధిలోని గురువారం గాదిర్యాల్ గ్రామంలో ఏర్పాటుచేసిన కంటి వెలుగు శిబిరాన్ని ఉమ్మడి గండిడ్ మండల ఎంపీపీ మాధవి, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, సర్పంచ్ పెరికిటి వెంకటరామ్ రెడ్డి లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన రెండవ విడత కంటి వెలుగు శిబిరం పేద ప్రజలకు చీకటి జీవితాలకు ఎంతో ఉపయోగపడుతుందని సూచించారు. పేద ప్రజలు ప్రైవేట్ దవఖానాల కెళ్ళి చూపించుకునే ఆర్థిక స్తోమత లేని వారికి కంటి వెలుగు ఎంతో మేలు చేస్తుంది అన్న అన్నారు. ఈ కార్యక్రమంలో కో ఆప్షన్ నెంబర్ సలీం,ఎంపిటిసి కోట్ల రాములమ్మ,డిప్యూటీ సర్పంచ్ రామకృష్ణ,క్యాంప్ ఆఫీసర్ డాక్టర్ దిలీప్, డాక్టర్ అజీజ్, మెడికల్ సూపర్వైజర్ రాఘవేందర్ గౌడ్, పి హెచ్ ఎం సీతమ్మ, డీఈవో గౌతమి,ఏఎన్ఎం నిర్మల,సెక్రెటరీ హజి, ఆశ వర్కర్లు శీలం లక్ష్మి, నీరటి లక్ష్మి, బిక్షపతి, హనుమంతు గౌడ్,శిలం హనుమయ్య, దేవనొల కృష్ణయ్య,కోట్ల రాములు, ఈడిగి అంజిలయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎంపీపీ భర్త రవి గౌడ్ పై దాడి

నవ తెలంగాణ- మిడ్జిల్



మిడ్జిల్ ఎంపీపీ తిరుపతమ్మ భర్త రవి గౌడ్ పై అదే గ్రామానికి చెందిన సురేష్ దాడి చేసిన సంఘటన గురువారం ఉదయం చోటుచేసుకుంది .గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం, మండలంలోని బోయిన్పల్లి గ్రామంలో అదే గ్రామానికి చెందిన సురేష్ గ్రామంలో రోడ్డును ఆక్రమించి ఇల్లు కట్టడం మంచి పద్ధతి కాదని సురేష్ కు చెప్పడంతో నేను ఇల్లు కట్టుకుంటుంటే మాటిమాటికి అడ్డం వచ్చి మాకే చెప్తావా అని దాడి చేసినట్లు గ్రామస్తులు తెలిపారు. వెంటనే కుటుంబ సభ్యులు గ్రామస్తులు రవి గౌడ్ను జడ్చర్ల ప్రభుత్వాసుపత్రికి చికిత్స నిమిత్తం తరలించారు. ప్రజలందరి కోసం రవిగోడు మాట్లాడితే అన్యాయంగా సురేష్ అందరం మాట్లాడుతున్నంగానే దాడి చేశారని తెలిపారు. రవి గౌడ్ పై దాడి చేసిన వ్యక్తిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

నవతెలంగాణ- రాజాపూర్

రాజాపూర్ మండలంలో తిర్మలాపూర్ గ్రామపంచాయతీలో పొట్లపల్లి వెంకటయ్య(70) అకస్మాత్తుగా మరణించారు.మృతికి యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి సంతాపాన్ని తెలిపారు. వెంకటయ్య(70) అంత్యక్రియల ఖర్చుల కోసం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించారు. ఈ కార్యక్రమంలో అభిమన్యు యువసేన మండల అధ్యక్షులు రామకృష్ణ గౌడ్, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు పెరుమల నర్సింలు, ఇస్తారయ్య, వెంకటయ్య గౌడ్, యాదయ్య, చుక్క మల్లేష్, కావలి రాజు, కొల్లూరి మల్లయ్య, నర్సింహులు శేఖర్,నాయకులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

బిందెశ్వరి ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకోవాలి

నవ తెలంగాణ- మిడ్జిల్

బీసీలు అందరూ కూడా బిందెశ్వరి ప్రసాద్ ను ఆదర్శంగా తీసుకొని ఎదగాలని కురువ యాదవ సంఘం మిడ్జిల్ మండల గౌరవ అధ్యక్షులు ఎల్లయ్య యాదవ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో బిందేశ్వరి ప్రసాద్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమీందారు కుటుంబంలో పుట్టి కేంద్ర మంత్రి ముఖ్య మంత్రి పదవులు వచ్చిన బీసీల కోసం తృణపయంగా వదులుకొని బీసీ రిజర్వేషన్ కోసం పోరాటం చేసిన మొదటి వ్యక్తి బిందెశ్వర్ ప్రసాద్న్నారు. ఈ కార్యక్రమంలో కురుమ యాదవ సంఘం మిడ్జిల్ మండల అధ్యక్షులు భాగం శంకర్ ,కురుమయ్య సంఘం నాయకులు వినోద్ కుమార్, లక్ష్మయ్య, కృష్ణయ్య, సత్యనారాయణ, శేఖర్, రాజు, ఈశ్వర్, ఆంజనేయులు, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవ తెలంగాణ - జడ్చర్ల

ప్రపంచ మేధావి భారత రాజ్యాంగ నిర్మాత దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ హైదరాబాద్ పట్టణంలో నిర్మించిన 125 అడుగుల భారీ అంబేద్కర్ విగ్రహావిష్కరణకు బడుగు బలహీన వర్గాల నాయకులతోపాటు అన్ని వర్గాల వారు తరలిరావాలని జడ్చర్ల మార్కెట్ కమిటీ డైరెక్టర్ కొంగలి నాగరాజు పిలుపునిచ్చారు. గురువారం ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా జడ్చర్ల పట్టణంలోని అంబేద్కర్ కూడలిలో గల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరుగుతుందని అనంతరం ముఖ్యఅతిథి ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో సభ నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. సభ అనంతరం ప్రతి ఒక్కరు హైదరాబాద్ కు తరలిరావాలని అంబేద్కర్ విగ్రహావిష్కరణలో పాల్గొనాలని ఆయన కోరారు.

నేడు గొర్రెల పంపిణీ పై అవగాహన

నవతెలంగాణ- గండీడ్

మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఉమ్మడి గండీడ్ మండలానికి చెందిన లబ్ధిదారులకు ఉదయం11 గంటలకు రెండో విడత గొర్రెల పంపిణీ పై అవగాహన నిర్వహిస్తున్నట్లు డాక్టర్ రాంప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని ప్రాథమిక గొర్రెల మరియు మేకల పెంపకం దారుల సహకార సంఘం అధ్యక్షులు,ఉపాధ్యక్షులు, కార్యదర్శులు, ప్రజా ప్రతినిధుల సమక్షంలో రెండో విడత గొర్రెల పంపిణీ లబ్ధిదారుల వాటా చెల్లింపుల గురించి అవగాహన కల్పించారు.

అప్పటికీ, ఇప్పటికీ తేడా గమనించండి

- సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్



మహబూబ్ నగర్ : మైనారిటీలు అధికంగా ఉన్న కశ్మీర్ లో కూడా తెలంగాణలో అమలవుతున్న పథకాలు లేవని రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, క్రీడలు, యువజన సర్వీసులు, సాంస్కృతిక పురావస్తు శాఖ మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ కోరారు. 2014 ముందు తర్వాత రాష్ట్రంలో, మహబూబ్ నగర్ నియోజకవర్గంలో మైనార్టీల కోసం జరిగిన సంక్షేమం, అభివృద్ధిని మైనారిటీ సోదరులు గమనించాలని మైనార్టీల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. గురువారం మహబూబ్ నగర్ పట్టణంలో ప్రభుత్వ ఆధ్వర్యంలో టీచర్స్ కాలనీలో ఉన్న కమలా గార్డెన్, బోయపల్లి గేట్ వద్ద ఉన్న రోజ్ గార్డెన్, జిల్లా జైలు సమీపంలో ఉన్న హెచ్.బి ఫంక్షన్ హాళ్లలో రంజాన్ పండుగ సందర్భంగా ప్రభుత్వం ముస్లిం మైనార్టీల కోసం ఏర్పాటు చేసిన రంజాన్ గిఫ్ట్ ప్యాక్స్ పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై... లబ్ధిదారులకు అందచేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ... మహబూబ్ నగర్ జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా మైనార్టీల సంక్షేమానికి అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టినట్లు మంత్రి వివరించారు. రూ.128 కోట్ల వ్యయంతో జిల్లాలో మైనార్టీ గురుకులాల సముదాయాన్ని నిర్మిస్తు న్నామని తెలిపారు. నిర్మాణంలో ఉన్న హజ్ హౌస్ వల్ల హజ్ యాత్రికులకు ఎంతో వెసులుబాటు కలుగుతుందని, మహబూబ్ నగర్ నుంచే నేరుగా విమానాశ్రయానికి వెళ్లే అవకాశం లభిస్తుందన్నారు. రూ. 50 లక్షల వ్యయంతో షాదీ ఖానా నిర్మిస్తున్నామన్నారు. పట్టణంలో 3230 మందికి షాది ముబారక్ కింద రూ. 1,00,116 చొప్పున అందించా మన్నారు. 4వేల మందికి రంజాన్ కానుకలు ఇస్తున్నామన్నారు.రూ.5. 33కోట్ల వ్యయంతో ఆర్థిక చేయూత అందించామన్నారు. 2,379 మంది మైనార్టీ విద్యార్థులకు రూ.27.20 కోట్ల ఉపకార వేతనాలు ఇస్తున్నామని, పోస్ట్ మెట్రిక్ విద్యార్థులకు ఏటా రూ. 36.50 లక్షలు ఖర్చు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. మైనార్టీ గురుకులాలలో 3000 మంది, కళాశాలలలో 1000 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని, సీఎం ఓవర్సీస్ స్కాలర్షిప్ కింద 19 మందికి రూ. 3.42 కోట్లను మంజూరు చేసినట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కేంద్రంలో అబ్దుల్ ఖాదర్ దర్గా, శాసాబ్ గుట్ట దర్గా, కేసిఆర్ పార్క్, ట్యాంక్ బ్యాండ్ సహా అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఏటా అనేక అభివృద్ధి పనులను చేస్తూ వెళ్తున్నామని తెలిపారు. గతంలో వైద్య చికిత్స నిమిత్తం ప్రతి జబ్బుకు హైదరాబాద్ వెళ్లే వారమని మార్గమధ్యలో అనేకమంది వైద్య సహాయం అందక చనిపోయే వారని, ఇప్పుడు ఎంత పెద్ద జబ్బు వచ్చినా ఇక్కడే వైద్యం అందించే విధంగా ఆస్పత్రి స్థాయిని పెంచడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ జి రవి నాయక్ తో పాటు, మార్కెట్ కమిటీ చైర్మన్ అబ్దుల్ రహమాన్, మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ వైస్ చైర్మన్ గణేష్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గిరిధర్ రెడ్డి, కౌన్సిలర్లు,మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి టైటాస్ పాల్ తదితరులు మంత్రి వెంట ఉన్నారు.



జర్నలిస్టులకు అండగా తెలంగాణ ప్రభుత్వం: మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ వెల్లడి

మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎల్లవేళలా జర్నలిస్టులకు అండగా నిలుస్తుందని రాష్ట్ర ఎక్సైజ్, క్రీడలు, సాంస్కృతిక, పర్యటక శాఖ మంత్రి డాక్టర్ వి. శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ ప్రభుత్వ ప్రధాన జనరల్ హాస్పిటల్ లో సమాచార పౌర సంబంధాల శాఖ, వైద్య ఆరోగ్య శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో గుర్తింపు పొందిన(17) మంది మహిళా జర్నలిస్టులకు ఉద్దేశించి ఏర్పాటుచేసిన ఉచిత ఆరోగ్య శిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి డాక్టర్ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ... తెలంగాణ రాక పూర్వం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలో 1194 మంది జర్నలిస్టులకు గుర్తింపు కార్డులు ఇవ్వగా, ఇప్పుడు 1895 మందికి గుర్తింపు కార్డులు ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చనిపోయిన 18 మంది జర్నలిస్టుల కుటుంబాలకు 18 లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని మీడియా అకాడమీ ద్వారా అందజేశామని ,అదేవిధంగా అనారోగ్యం పాలైన జర్నలిస్టులకు 8 మందికి రూ. 50 వేల చొప్పున 4 లక్షల రూపాయల ఆర్థిక సాయం అందించామన్నారు. మున్సిపల్ చైర్మన్ కె సి నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, హాస్పిటల్ అభివృద్ధి సంస్థ సభ్యురాలు లక్ష్మి, సమాచార శాఖ సహాయ సంచాలకులు యు .వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కృష్ణ, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ భాస్కర్, ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రామ్ కిషన్, ఆర్ఎంఓ లక్ష్మణ్, డాక్టర్ జీవన్, డాక్టర్ శశికాంత్, డాక్టర్ సంధ్య ,సృజన, తదితరులు ఉన్నారు.

సామాజిక న్యాయం కోసం సీఐటీయూ పోరాటం



నవ తెలంగాణ- మహబూబ్ నగర్

దేశంలో బిజెపి ప్రభుత్వం చేస్తున్న అరాచాకాలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తామని సిఐటియు సీనియర్ నాయకులు కే. గోపాల్ పిలుపునిచ్చారు. గురువారం సిఐటియు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో పది కిలోమీటర్ల వాక్తర్ సోషల్ జస్టిస్ సామాజిక న్యాయం కోసం పాదయాత్ర ను సిఐటియూ జిల్లా కార్యాలయం దగ్గర గ్రామీణ వికాస్ బ్యాంక్ఎంప్లేస్ యూనియన్ రీజియన్ కార్యదర్శి విజయ్ కుమార్, బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కృష్ణయ్య, హమాలిస్ యూనియన్ జిల్లా ప్రెసిడెంట్ ఎస్కేదావీద్, జిల్లా ఉపాధ్యక్షులు గోనెల ఆంజనేయులు జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ మీదుగా జిల్లా జైలు ,భగీరథ కాలనీ, క్రిస్టియన్ పల్లి మీదుగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం పాదయాత్ర చేరుకొని ధర్నా నిర్వహించారు .ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సీనియర్ నాయకులు కిల్లె గోపాల్, సిఐటియూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దీప్లా నాయక్ నల్లవెల్లి కురుమూర్తి లు మాట్లాడుతూ దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కులవివక్షలకు వ్యతిరేకంగా పోరాడే సంఘాలకు సిఐటియు అండగా ఉంటుందన్నారు.సామాజిక ఉద్యమాలను బలపరచాలన్నారు.బిజెపి పాలిత రాష్ట్రాల్లో మూడు రెట్లు హింస పెరిగిందన్నారు. ముస్లిం మైనార్టీల పైన దేశద్రోహ ముద్ర వేసి వారు ఈ దేశం వారు కాదని అబద్ధపు ప్రచారాలు చేస్తుందన్నారు.కార్మిక వర్గం చైతన్యంతో ఇట్లాంటి మతోన్మాద అరాచక చర్యలను ఖండించి పోరాడాలని వారు పిలుపునిచ్చారు. ఇందులో భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి వరదగాలన్న సిఐటియూ జిల్లా ఉపాధ్యక్షులు సత్తన్న జిల్లా కోశాధికారి బి చంద్రకాంత్ టౌన్ నాయకులు రాజకుమార్ ,గోనెల నాగరాజు, గోకరి నరసింహులు,నాయకులు రమేష్ మంజుల, వర్షా బేగం గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు నారాయణ, మైబు తదితరులు పాల్గొన్నారు అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ సీతారామారావుకి వినతి పత్రం అందజేశారు

ఘనంగా టీఎస్‌యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



మహబూబ్ నగర్ : తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్(టి.ఎస్.యు.టి.ఎఫ్) 10వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మహబూబ్ నగర్ లోని స్థానిక యు.టి.ఎఫ్ కార్యాలయం వద్ద నిర్వహించారు.ఈ సందర్భంగా కార్యాలయం వద్ద ఉద్యమ పతాకాన్ని రాష్ట్ర మాజీ కోశాధికారి ఎస్.కిష్టయ్య ఆవిష్క రించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ అధ్యయనం, అధ్యాపనం, సామాజిక స్పృహ లక్ష్యాలతో విద్యారంగ సమస్యలు, ఉపాధ్యాయ సమస్యలపై నిరంతరం అలుపెరుగని పోరాటం చేస్తుందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఉన్న ఘనమైన చరిత్రను గల యూటీఎఫ్ కు కొనసాగింపుగా ఏర్పడి నేటితో పది వసంతాలు పూర్తి చేసుకున్నదని గుర్తు చేశారు. ఈ సంధర్భంగా అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు ఎన్.వెంకటేష్, కె.రవికుమార్ లు మాట్లాడుతూ వేసవిలోనే బదిలీలు, పదోన్నతులు చేపట్టటానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. బదిలీలపై హైకోర్టులో నడుస్తున్న కేసు జూన్ 13 కు వాయిదా పడటం విచారకరమని కేసు వాయిదాను ఈ నెలాఖరులోగా ముందుకు జరిపే విధంగా విద్యా శాఖ అధికారులు ప్రయత్నం చేయాలన్నారు. వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు పూర్తి చేసి ప్రత్యక్ష నియామకాలకు నోటిఫికేషన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు సృజన,జిల్లా కోశాధికారి వి.భాస్కర్,జిల్లా కార్యదర్శి కిష్ట్యానాయక్, జిల్లా ఆడిట్ కమిటీ కన్వీనర్ కె.శివరాజ్, జిల్లా కమిటీ సభ్యులు శంకర్, అక్తర్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల కన్సిట్యూషనల్ మార్చి ర్యాలీని విజయ వంతం చేయండి

నవ తెలంగాణ మహబూబ్ నగర్

సిపిఎస్ ఉద్యోగుల కన్స్టిట్యూషనల్ మార్చి ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా అధ్యక్షులు బాలస్వామి కోరారు. గురువారం మున్సిపాలిటీ లో జరిగిన సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పెన్షన్ బిక్ష కాదు ఉద్యోగి హక్కు అని సుప్రీంకోర్టు తెలియపరచినప్పటికిని ప్రభుత్వాలు అమలు పరుస్తలేవన్నారు. అందుకే ఈ నెల 16 వ తారీఖు ఆదివారం జరిగే సి.పి.యస్ ఉద్యోగుల కన్సిట్యూషనల్ మార్చి ర్యాలీ లో సీపీఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అన్నారు. అనంతరం కర పత్రంను విడుదల చేసినారు. జిల్లా భాధ్యులు వజ్ర కుమార్ రెడ్డి, ఇందిర, రాఘవేందర్ రెడ్డి, శ్యామ్సన్ ఇనాయత్, పరిమళ, లక్ష్మణ్ పాల్గొన్నారు.

టీఎస్పీఎస్ పేపర్ లీకేజీ ప్రభుత్వ వైఫల్యం

నవ తెలంగాణ- మహబూబ్ నగర్

8 సంవత్సరాల తర్వాత తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన ఉద్యోగ నోటిఫికేషన్ల పరీక్షలలో టీఎస్పీఎస్ పేపర్ లీకేజీ ప్రభుత్వ వైఫల్యం అని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి ఆరోపించారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన పేపర్ లీకేజీ పై అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. అఖిలపక్ష నాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి పలు అంశాలపై చర్చించిన అఖిల పక్ష నాయకులు. ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షులు జి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ. టీఎస్పీఎస్సీ పేపర్ లీకేజీ ప్రభుత్వ వైఫల్యం అని మండిపడ్డారు. ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న తెలంగాణను సీఎం కేసీఆర్ నీరుగారుస్తూ విద్యార్థుల జీవితాలతో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వస్తే తమ జీవితాలు బాగుపడతాయి అనుకున్న విద్యార్థులు వారి తల్లిదండ్రుల ఆశలు ఆవిరిపోయాయన్నారు.తూతూ మంత్రంగా ఉద్యోగ ప్రకటనలు చేస్తూ.. పబ్బం గడుపుకుంటున్నారని వాపోయారు. బిఆర్ఎస్ పాలకుల అవినీతి, అసమర్థత వల్లనే పేపర్ లీకేజి జరిగిందని, ప్రభుత్వ పెద్దల అండదండలతో ఒక వ్యాపారంగా ఎదిగిందని జియంఆర్ ఆరోపించారు. తెలంగాణ జన సమితి నాయకులు, పాలమూరు అధ్యాయన వేదిక మేధావులు, అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ హైదరాబాద్ లో అఖిలపక్ష నాయకులు నిర్ణయించిన మాదిరిగా విద్యార్థులకు భరోసా కల్పించేందుకు, న్యాయమైన డిమాండ్ల సాధన కోసం పోరాటం సాగిస్తూ ఈ నెల ఏప్రిల్ 18న హైదరాబాద్‌లో 'నిరుద్యోగుల గోస - అఖిల పక్ష భరోసా - నిరసన దీక్షను విజయవంతం చేద్దామని, లీకేజీ సమస్య పరిష్కారమయ్యేంత వరకు సంఘటితంగా పోరాటం చేద్దామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి సంజీవ్ ముదిరాజ్ గారు, నారాయణ పేట జిల్లా అధ్యక్షులు వాకిటి శ్రీహరి గారు, పాలమూరు అధ్యాయన వేదిక కన్వీనర్ రాఘవ చారి, జిల్లా ప్రధాన కార్యదర్శి శ్యామ్యుల్, అంబేద్కర్ పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్ బహదూర్, జిల్లా మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు వసంత రాఘవేంద్ర రాజు, మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షులు జహీర్ అక్తర్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు సాయిబాబా, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, టౌన్ కాంగ్రెస్ అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, జిల్లా అధ్యక్షులు రాములు యాదవ్, యువజన కాంగ్రెస్ అసెంబ్లీ అధ్యక్షులు జె. చంద్రశేఖర్, రాష్ట్ర కార్యదర్శి రమేష్, మరియు అఖిలపక్ష నాయకులు, ప్రజా సంఘాల నాయకులు, టౌన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





వ్యాపారంలో నష్టం వచ్చిందని యువకుడు ఆత్మహత్య

పెబ్బేరు : అరటి పండ్ల వ్యాపారంలో నష్టాలు వచ్చాయని మానసికంగా కుంగిపోయి, చేసిన అప్పులు తీర్చలేక పెబ్బేరు పురపాలక కేంద్రంలో ఓ యువకుడు ఉరి వేసుకున్నాడు. పెబ్బేరు ఎస్సై జగదీశ్వర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం పురపాలక కేంద్రంలోని అశోక్ నగర్లో నివాసముంటున్న షాషాబీ, శాషాలకు ఇద్దరు కుమారులు. అందులో చిన్నవాడైన మాసుమ్(22) అరటి పండ్ల వ్యాపారం చేసేవాడు. పెబ్బేరులోనే ఓ షట్టర్ అద్దెకు తీసుకొని వ్యాపారం చేస్తున్నాడు. వ్యాపారం సరిగ్గా నడవకపోవడంతో నష్టాలపాలయ్యాడు. గతంలోనూ ఓ సారి పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నం చేశాడని ఎస్ఐ తెలిపారు. ఆర్థిక ఇబ్బందులు, చేసిన అప్పులు తీర్చలేక తీవ్ర మనోవేదనకు గురై గురువారం మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో చీర కొంగుతో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గంట సేపటి తరవాత తల్లి షాషాబీ, అన్న నబీలు వచ్చి చూడగా అప్పటికే చనిపోయి ఉండటంతో పోలీసులకు సమాచారమిచ్చారు. పోలీసులు అక్కడికి చేరుకొని ఘటన స్థలాన్ని పరిశీలించి మృతదేహాన్ని వనపర్తి జిల్లా ఆసుపత్రికి తరలించారు. తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జగదీశ్ రెడ్డి తెలిపారు.

నేడు అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవాలు

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132 వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఉదయం 10 గంటలకు వనపర్తి జిల్లా కేంద్రంలోని దాచర్ల లక్ష్మయ్య ఫంక్షన్ హాల్ లో నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్సీ సంక్షేమ అభివృద్ధి శాఖ అధికారిని నుషిత తెలిపారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ హాజరవుతారని ఆమె తెలిపారు ఈ కార్యక్రమానికి పట్టణ ప్రజలు హాజరై విజయవంతం చేయాలని ఆమె కోరారు

మనువాదాన్ని మట్టు పెడదాం

- సామాజిక న్యాయం కోసం సిఐటియు 13 కిలోమీటర్ల పాదయాత్ర
- సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ -వనపర్తి రూరల్

మనువాదాన్ని మట్టు పెడదాం రాజ్యాంగాన్ని రక్షించుకుందామని సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. గురువారం ఈ పాదయాత్ర జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నాగవరం తండా నుండి రాజు చౌక్ వనపర్తి డిపో ఆర్డీవో ఆఫీస్ జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూఈ పాదయాత్ర ముఖ్య ఉద్దేశం దళితులు గిరిజనులు మహిళలు మైనార్టీలపై జరుగుతున్న దాడులు అత్యాచారాలు కుల వివక్షలకు వ్యతిరేకంగా పోరాడే ప్రజాసంఘాలకు అండగా కార్మిక వర్గం నిలవాలని కార్మికులు ఉద్యోగులు అంతా సంఘీభావం తెలపాలన్నారు. ఉద్యమాలకు సిద్ధం కావాలన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులపై ఈ మధ్యకాలంలో రెట్టింపు అయిందని మోడీ సొంత రాష్ట్రం గుజరాత్ లో వునా పట్టణంలో ఆవు మాంసం వలుస్తున్నారని అనుభవంతో నలుగురి దళిత యువకులను చెట్టుకు కట్టేసి కొట్టారని ఒక దళితున్ని గుర్రం ఎక్కాడని కింద పడేసి కొట్టి చంపాలని గుర్తుచేశారు. బిజెపి ప్రభుత్వం వేల సంవత్సరాల నాటి బూజుపట్టిన సిద్ధాంతాలను అమలు చేయడానికి ప్రయత్నిస్తున్నదని మతం పేరుతో దేశభక్తి పేరుతో ప్రజలలో కార్మికులలో చిచ్చు పెడుతున్నదన్నారు. దళితులు గిరిజనులు మహిళలపై విచ్చలవిడిగా దాడులు చేస్తున్నారని ఇలాంటి నీచ రాజకీయ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల సామాజిక న్యాయం కోసం ఈ పాదయాత్ర నిర్వహించామన్నారు. నూతన విద్యా విధానం పేరుతో మనవాద సిద్ధాంతాన్ని విద్యా విధానంలో చొపించి అమర పరిస్థితిని దీనికి వ్యతిరేకంగా అన్ని రంగాల కార్మికులు రైతులు కూలీలు ప్రజలు, మేధావులు ప్రజాతంత్ర వాదులు ఐక్యమై పెద్ద ఎత్తున ఉద్యమించి మన రాజ్యాంగాన్ని రక్షించుకోవాలని కోరారు. ఈ పాదయాత్ర ధర కలెక్టర్ కార్యాలయానికి చేరుకొని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏవో కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎం రాజు, జిల్లా ఉపాధ్యక్షులు బొబ్బిలి నిక్సన్, కోశాధికారి శారద జిల్లా సహాయ కార్యదర్శి గోపాలకృష్ణ, గంధం మదన్ సూర్యవంశం, రాము ,జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు ,ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బుచ్చమ్మ, నాగవరం ,హమాలీ సంఘం అధ్యక్షులు రాములు, వ్యవసాయ మార్కెట్ అమాల సంఘం కార్యదర్శి ముంత రాములు, ఇండ్ల స్థలాల పోరాట నాయకురాలు, ఉషనమ్మ ,నారాయణమ్మ ,ఆశా వర్కర్స్ అంగన్వాడీలు హమాలీలు పాల్గొన్నారు.

అంబలి కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ- ఆత్మకూరు

పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం వద్ద గురువారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి అంబలి కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల వేసవి తాపాన్ని దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రిరవికుమార్, వైస్‌చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి, కౌన్సిలర్లు పోషన్న, రామకృష్ణ, మండల పరిషత్ అధ్యక్షుడు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కోటేశ్వర, సింగిల్ విండోచైర్మన్లు గాడికృష్ణమూర్తి, లక్ష్మీకాంతరెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్‌యాదవ్, పట్టణ అధ్యక్షుడు జానకిరాములు, బీఆర్ఎస్ నాయకులు కిషోర్, కర్రె శ్రీను, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోండి

నవతెలంగాణ- పెబ్బేరు

కంటి వెలుగు పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ ఆవుల శైలజ కురుమూర్తి అన్నారు. గురువారం మండలంలోని పాతపల్లిలో కంటివెలుగును మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు ఆవుల శైలజ కురుమూర్తి , జెడ్పీటీసీ పద్మవెంకటేష్, స్థానికసర్పంచ్ రవీందర్‌నాయుడు ప్రారంభించారు. కంటివెలగు కార్యక్రమం ఆరురోజులు ఉంటుందని స్థానిక సర్పంచ్ రవీంద్రనాయుడు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీటీసీ వేణుగోపాల్, వైద్య అధికారిణి సుధారాణి, వైద్య సిబ్బంది సూర్య నారాయణ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రైతు సంఘం ఆవిర్భావ దినోత్సవం

నవతెలంగాణ- వీపనగండ్ల

మండల పరిధిలోని గోపాల్‌దిన్నెలో తెలంగాణ రైతు సంఘం పిలుపులో భాగంగా అఖిలభారత కిసాన్‌సభ ఆవిర్భావ దినోత్సవాన్ని గ్రామ కమిటీ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించారు. రైతు సంఘం మండల ఉపాధ్యక్షుడు శేఖర్‌రెడ్డి మాట్లాడుతూ .. దున్నే వాడికి భూమి ఆంగ్లేయుల భారతదేశ అన్ని విడిచి వెళ్లాలని నినాదంతో 1936 ఏప్రిల్ 11న స్వాతంత్ర ఉద్యమంలో భాగంగా అఖిల భారత కిసాన్ సభ ఏర్పడిందన్నారు. రైతులు వ్యవసాయ కార్మికులు గ్రామీణ పేదలని సంఘటిత పరిచిందన్నారు.బీజేపీ ప్రభుత్వం తెచ్చిన మూడు వ్యవసాయ చట్టాలను ఢిల్లీలో రైతంగ పోరాట ఫలితంగా ఉపసంహరించుకోవడం జరిగిందన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు కోసం కనీస మద్దతు ధరల చట్టం రుణ విమోచన చట్టం కోసం మరో పోరాటానికి సిద్ధం కావాలని రైతంగానికి పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు బాలస్వామి, చంద్రయ్య, వెంకటమ్మ ఈశ్వరమ్మ, రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

చలివేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - వీపనగండ్ల

మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల నాయకులు ముంత మల్లయ్య యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని గ్రామ సర్పంచ్ గ్రామ సర్పంచ్ నరసింహారెడ్డి తోపాటు ముంత మల్లయ్య ప్రారంభం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలకు వివిధ గ్రామాల నుంచి వచ్చే ప్రజలు దాహార్తి తీర్చుకునేందుకు చలివేంద్రాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొల్లాపూర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చాపల, సాయి బాబా, బీఆర్ఎస్ నాయకులు కరుణాకర్ రెడ్డి, శివ యాదవ్ గ్రామస్తులు ఎస్ వెంకటయ్య చిన్న ఉషన్న కాన మౌని రాముడు ఆశన్న తదితరులు పాల్గొన్నారు.

మనఊరు -మనబడితో పాఠశాలలకు కొత్తకళ

నవ తెలంగాణ- ఆత్మకూరు

పట్టణంలోని ఏడోవార్డులో గురువారం స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి మన ఊరు- మనబడి కింద మంజూరైన జూనియర్ కళాశాల ఆవరణలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అభివృద్ధి పనులు 12 అంశాలకు సంబంధించి రూ.70 లక్షలతో చేపట్టాల్సిన పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు మన ఊరు- మనబడితో కొత్త కళ రానుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ రమేష్, మండల అభివృద్ధి అధికారి వెంకటేశ్వర్లు, మండల తాసిల్దార్ సింధుజ, పంచాయతీ రాజ్ ఏఈ ధర్మరాజు, మండల పరిషత్ అధ్యక్షులు బంగారు శ్రీనివాసులు, ఉపాధ్యక్షుడు కోటేశ్వర్ , మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, నాయకులు కర్రె శ్రీను, పోశన్న, రామకృష్ణ, వేణుగోపాల్ రెడ్డి, రియాజ్ అలీ, జానకి రాములు తదితరులు పాల్గొన్నారు.

ఫంక్షన్ వర్టికల్స్ పకడ్బందీగా అమలు చేయాలి : ఎస్పీ

నవ తెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని పోలీసు ప్రధాన కార్యాలయం నందు గురువారం జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి 14 వర్టికల్స్ ఒక్కొక్క వర్టికల్ ఇంచార్జులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో రిసెప్షన్, స్టేషన్ రైటర్ ,బ్లూ కోర్టు పెట్రో కార్ ,కోర్టు డ్యూటీ ఆఫీసర్, టెక్ టీం, ఎస్ కమ్యూనిటీ పోలీసింగ్ ట్రాఫిక్ స్టేషన్ ఇంచార్జ్ షో, ఐట,వారెంట్స్ అండ్ సామాన్స్ ,సైబర్ క్రైమ్స్ ఈ వర్టికల్స్ సమర్థవంతంగా అమలుపరచాలని అన్నారు. రిసెప్షన్ వర్టికల్ గురించి ఆమె వివరిస్తూ పోలీస్ స్టేషన్ కు వివిధ రకాల కారణాలవల్ల అభ్యర్థనలు ఇవ్వడానికి ఫిర్యాదులు ఇవ్వడానికి సమాచారం సహాయం కోసం వచ్చే ప్రతి ఒక్కరిని మర్యాదపూర్వకంగా ఆహ్వానించి వారికి తగు సేవలు అందించడంలో రిసెప్షన్ అధికారి యొక్క పాత్ర కీలకమైందని ప్రజలందరికీ పోలీసు వ్యవస్థ పై నమ్మకం కలిగించాలన్నారు. విశ్వాసం కలిగించడంలో రిసెప్షన్ అధికారి ముఖ్యపాత్ర వహిస్తారని రిసెప్షన్ అధికారి బాధితులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తిస్తూ వారి పట్ల స్నేహపూర్వకంగా వ్యవహరించాలని ప్రజలకు పోలీసులపై నమ్మకం ఏర్పడే విధంగా మలుచుకోవాలని ఆమె తెలిపారు. ఈ సమీక్ష సమావేశంలో అడిషనల్ ఎస్పీ షాకీర్ హుస్సేన్ డిఎస్పి ఆనందారెడ్డి, కొత్తకోట సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరెడ్డి ,ఆత్మకూరు సిఐ శ్రీ రత్నం, డిసిఆర్బిఎస్ఐ వెంకటేష్ జిల్లాలోని అన్ని పోలీస్స్టేషన్ల ఎస్సైలు పాల్గొన్నారు

పౌరులు చట్టాలపై అవగాహన

నవతెలంగాణ -వనపర్తి రూరల్

పౌరులు చట్టాలపై పూర్తిస్థాయిలో ఆహా అవగాహన పెంపొందించుకోవాలని దీని ద్వారా మెరుగైన సమాజం ఏర్పడుతుందని జూనియర్ సివిల్ జడ్జి వై జానకి అన్నారు. గురువారం వనపర్తి జిల్లా పరిధిలోని పెద్దగూడెం తండాల్లో జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో డాక్టర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా చట్టాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ప్రాథమిక హక్కులకు ప్రాధాన్యత ఇచ్చారని భారత సమాజంలో ప్రతి పౌరుడు విద్యా హక్కుతో పాటు జీవించే హక్కును కల్పించారన్నారు. మహిళలు గృహహింస నిరోధక చట్టాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. న్యాయస్థానంలో పేదలకు న్యాయ సేవ అధికార సంస్థ ద్వారా ఉచిత న్యాయ సేవలను అందిస్తున్నామని తెలిపారు. ఇటువంటి సేవలను అందరూ వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ఉత్తరయ్య తిరుపతయ్య ప్రవీణ్ నరేందర్ సర్పంచ్ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

అంబెద్కర్ విగ్రహం ఆవిష్కరణ

నవతెలంగణ -పెంట్ల వెల్లి

మండల కేంద్రంలో గురువారం అంబెడ్కర్ కమిటీ అధ్యర్యంలో నూతన అంబెడ్కర్ కాంస్య విగ్రహం ఆవిష్కరించిన ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి.ఎంపీ పోతుగంటి రాములు,సబ్ అధ్యక్షుడు బత్తిని రాము హైకోర్టు న్యాయ వది ఆధ్వర్యంలో బహిరంగ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ చైర్మన్, మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, బిజెపి నాయకులు సుధాకరవు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కేతు రి వెంకటేష్, స్థానిక సర్పంచ్ సువర్ణ మ్మ, టిఆర్ ఎస్ నాయకులు సురేందర్ గౌడ్, రాజేష్, శేషు, సర్పంచ్ నాగరాజు, ఖాజా,అంబెడ్కర్ కమిటీ నాయకులు బత్తిని రాజు, బాలస్వామి, కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున ప్రజలు పాల్గొన్నారు.

ఎల్‌వోసీల అందజేత..



నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు, అమరచింత పట్టణాలలో గురువారం సీఎం సహాయనిధి నుంచి మంజూరైన వివిధ చెక్కులను స్థానిక ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి పంపిణీ చేశారు. అమరచింత మండలంలో ముగ్గురికి రూ. 77వేల చెక్కులను బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆదేవిధంగా ఆత్మకూరు పట్టణంలో వివిధ గ్రామాలకు చెందిన 16 లబ్దిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాలలో మున్సిపల్ చైర్మన్ మంగమ్మనాగభూషణంగౌడ్, టీఆర్ఎస్ అధ్యక్షుడు ముదిరాజ్, ఎస్ ఏరాజు, నరసింహగౌడ్, మున్సిపల్‌చైర్మన్ గాయత్రిరవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్‌రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటాం.



నవతెలంగాణ -పెద్దమందడి

ప్రమాదవశాత్తు పూరి గుడిసెకు నిప్పు అంటుకొని సర్వం కోల్పోయిన బాధితునికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి సతీమణి వాసంతి ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని ఓదార్పునిచ్చారు. గురువారం పెద్దమందడి మండలం చిన్నమందడిలో ప్రమాదవశాత్తు నష్టపోయిన కుటుంబాన్ని పరామర్శించిన ఆమె వారికి రూ.10 వేల నగదు సహాయం , వంట సామాగ్రి అందజేశారు. అవసరమైన ఇతర సాయం చేసి ఆదుకుంటామని, డబల్ బెడ్రూం ఇల్లు మంజూరుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలోని తాసిల్దార్ సంధ్య, ఎంపీడీవో అబ్దులుధిన్, రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు అమద్, ఆర్ఐ తిరుపతయ్య,గ్రామ గొర్రెల కాపారుల సంఘం డైరెక్టర్ నాగేంద్ర యాదవ్,ఉప సర్పంచ్ శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్తలు కలిసికట్టుగా పనిచేయాలి

నవ తెలంగాణ- ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్యకర్తలు తమ అభిప్రాయాలు తెలియపరిచారు. ప్రతి సమావేశానికి పట్టణ సెల్ బాధ్యులు హాజరు కావాలని, విభేదాలు విస్మరించి పార్టీ కోసం పటిష్టమైన పని చేయాలని పేర్కొన్నారు. అలాగే కార్యకర్తలు వివిధ వర్గాలుగా ఉండకుండా ఐక్యతతో పనిచేయాలని పేర్కొన్నారు. వ్యక్తులు ముఖ్యం కాదని పార్టీ ముఖ్యమని భావనతో కృషి చేయాలని ,అదేవిధంగా పార్టీ అభివృద్ధికి కార్యకర్తలు కలిసికట్టుగా కృషి చేయాలని మండల అధ్యక్షులు నలగొండ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు మొగిలి గంగాధర్ గౌడ్, బాల గౌడ్, విజయ్ కుమార్ రెడ్డి, రవీందర్, రహమతుల్లా ,ఈర్లదిన్నె శ్రీనివాసులు, తిత్తుల చెన్నయ్య, బుచ్చన్న, గంగా, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేద కుటుంబానికి ఫ్యాన్ వితరణ

నవతెలంగాణ - పెబ్బేరు



నిరుపేద కుటుంబానికి ఫ్యాన్ వితరణ చేసినట్లు వనపర్తి జిల్లా జూనియర్ ఎన్టీఆర్ అధ్యక్షుడు టీఎస్ ఎల్లారెడ్డి తెలిపారు. గురువారం ఫ్యాన్స్ తరుపున మండలంలోని కంచిరావుపల్లిలో నిరుపేద కుటుంబమైన పెంట్లవెల్లి రాజు రాధిక దంపతులు కుమారుడు జగదీశ్వర్ పుట్టినప్పటి నుంచి కాలు, చేతులు, నడుము పనిచేయడం లేదు. ఈ ఇబ్బంది పడుతున్న సందర్భంగా అట్టి జగదీశ్వర్ కి టేబుల్ ఫ్యాన్ వితరణ చేశారు.

అంబేద్కర్ జయంతి ఉత్సవాలకు జయప్రదం చేయండి

నవతెలంగాణ -పెద్దమందడి

బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని మహనీయుల ఉత్సవ కమిటీ సభ్యులు కోరారు. గురువారం పెద్దమందడి మండల కేంద్రంతో పాటు గణపురం మండల కేంద్రంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల జయప్రద కార్యక్రమము కూడా పత్రికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో గంధం లక్ష్మయ్య మాదిగ, మహనీయుల ఉత్సవ కమిటీ కన్వీనర్, రాజేష్ మాదిగ, ఎమ్మార్పిఎస్ జిల్లా కన్వీనర్ రవి ప్రసాద్,మహనీయుల ఉత్సవ కమిటీ కో కన్వీనర్ కొమ్ము చెన్న కేశవులు మాదిగ, మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా సీనియర్ నాయకులు కొమ్ము చెన్నయ్య, తదితరులు పాల్గొన్నారు.

కంటి వెలుగు కార్యక్రమం పై ప్రజలకు అవగాహన

నవతెలంగాణ- పాన్‌గల్

పానగల్లు మండల పరిధిలోని గోపులాపూర్ గ్రామంలో జిల్లా కలెక్టర్ గారి ఆదేశానుసారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో తెలంగాణ సాంస్కృతిక సారధి కళాబృందం వనపర్తి గారి సారథ్యంలో కంటి వెలుగు మరియు క్షయ వ్యాధి నివారణ కార్యక్రమం గురించిన అవగాహన కార్యక్రమాన్ని పాటల రూపంలో ప్రజలకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచు రాణి , పంచాయతీ కార్యదర్శి స్వాతి, జిల్లా టిబి అధికారులు బాసిత్ , నగేష్ , ప్రవీణ్, కంటి వెలుగు వైద్యాధికారి మమత, సిబ్బంది (సుమనశ్రీ, నర్సమ్మ, రామచందర్,) గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

నేడు 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నవతెలంగాణ వనపర్తి రూరల్



అంబేద్కర్ జయంతి సందర్భంగా హైదరాబాద్లో నిర్మించినటువంటి 125 అడుగుల అంబేద్కర్ విగ్రహావిష్కరణ కార్యక్రమానికి జిల్లా నుండి ఏడు బస్సులు బయలుదేరేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ విగ్రహ ఆవిష్కరణకు జిల్లా నుంచి హాజరయ్యే ప్రజల తరలింపు కోసం చేస్తున్న ఏర్పాట్లపై కలెక్టర్ గురు వారం ఐడిఓసి హాల్లో సంబంధిత అధికా రులతో సమీక్షించారు. శుక్రవారం ఉదయం జిల్లాలోని మండల కేంద్రం నుంచి ఉదయం 7:30 కు బస్సులు బయలుదేరి హైదరాబాద్కు చేరుకునే విధంగా ప్రణాళికను సిద్ధం చేశామన్నారు. ఈ కార్యక్ర ˊమం అయిపోయిన తర్వాత తిరిగి వచ్చే వరకు ప్రయాణంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు ప్రతి బస్సులో ఒక లైజనింగ్ అధికారిని పోలీస్ అధికారిని అసిస్టెంట్ సిబ్బందిని ఏర్పాటు చేశామన్నారు. మండల కేంద్రంలో తహసీల్దార్ బ్రేక్ ఫాస్ట్ తో పాటు బస్సులో నీళ్ల బాటిల్స్ స్నాక్స్ ఏర్పాటు చేయాలని, ప్రతి బస్సులో 50 మంది వరకు ప్రజలను ఉంచాలన్నారు. ఆవిష్కరణ కార్యక్రమానికి హాజరయ్యే ప్రజలకు లంచ్ డిన్నర్లు నాణ్యమైన భోజన సదుపాయం కల్పించడం జరుగుతుందన్నారు. దేశంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహావిష్కరణకు ప్రజల తరలింపు కోసం పకడ్బందీగా ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

భూములు కోల్పోయిన రైతులకు రూ. 40 లక్షలివ్వాలి

నవతెలంగాణ- వీపనగండ్ల



సింగోటం గోపాల్ దిన్నే రిజర్వాయర్ లింకు కెనాల్‌లో భూములు కోల్పోతున్న రైతులకు ఎకరాకు 40 లక్షలు చెల్లించాలని భూనిర్వాసితుల పోరాట మండల కన్వీనర్ రామచంద్రయ్య గౌడ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్ రెడ్డి అన్నారు మండల పరిధిలోని కొర్లకుంట గ్రామంలో భూ నిర్వాసితుల పోరాట కమిటీ ఆధ్వర్యంలో రైతుల కలిసి నిరసన కార్యక్రమాన్ని రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా భూనిర్వాసితుల పోరాట మండల కన్వీనర్ రామచంద్రయ్య గౌడ్, తెలంగాణ రైతు సంఘం జిల్లా అధ్యక్షులు బాల్రెడ్డి మాట్లాడుతూ కొర్లకుంట గ్రామంలో నిన్న పోలీసులు బలగాలతో రైతు లకు ఇష్టం లేకుండా వారి పొలంలో సర్వే చేయడం వల్ల రైతుల ఆందోళనలకు గురి కావడం జరిగిందన్నారు. చేయడం సరైన పద్ధతి కాదని వారన్నారు. ఒకవైపు బహిరంగ మార్కెట్లో ఎకరాకు 15 లక్షల నుండి 20 లక్షల వరకు కొనుగోలు చేస్తున్నారని భూములు కోల్పోతున్న రైతులకు బహిరంగ మార్కెట్ కు నాలుగింతలు కలిపి 40 లక్షల రూపాయలు ఇస్తేనే రైతులు ఇచ్చినట్లుగా న్యాయం జరుగుతుందన్నారు .లేదంటే భూమికి భూమి అయినా ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్థానిక ఎమ్మెల్యే ప్రజా ప్రతినిధులు అధికారులు స్పందించి న్యాయం చేయాలని కోరారు. లేనిపక్షంలో ఆందోళన పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం మండల ఉపాధ్యక్షులు బాల గౌడ్ రైతులు గోపాల్ నాయక్ వర్షా నాయక్ వెంకటయ్య కృష్ణయ్య భగవంతురాజు తదితరులు పాల్గొన్నారు.

పార్లమెంటులో మద్దతు ధర చట్టం చేయాలి

నవతెలంగాణ- పాన్‌గల్

రైతు సమస్యల పరిష్కారం కోసం స్వాతంత్రానికి పూర్వం 1936 లోనే ఏఐకేఎస్ ఏర్పడిందని పేర్కొన్నారు. ఏఐకేఎస్ 88వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెల్ల రాళ్లపల్లి తండాలో ఏఐకేఎస్ జెండా ఎగరవేశారు. ఈ సందర్భంగా రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి మాట్లాడుతూ ఓ పక్క స్వాతంత్ర్య ఉద్యమం, మరోపక్క రైతాంగ సమస్యలపై పోరాటం చేసిందని , తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటం చేసిన ఘనత ఏఐకేఎస్ కు ఉందని కొనియాడారు. ఓ పక్క రైతు సమస్యల పరిష్కారం కోసం పోరాడుతూనే స్వాతంత్ర పోరాటంలోనూ వీరోచితంగా పోరాడిందని, నేటికీ రైతుల పక్షాన పోరాటం చేస్తూనే ఉందని పేర్కొన్నారు. ఇటీవలే ఢిల్లీలో రైతు వ్యతిరేక చట్టాలపై జరిగిన పోరాటంలో ఏఐకేఎస్ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. పార్లమెంటులో రైతుకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చట్టం తేవాలని, విద్యుత్ సంస్కరణలకు వ్యతిరేకంగా పోరాటం కొనసాగిస్తుందని అన్నారు. అనేకరకాలుగా రైతాంగ సమస్యలపై పోరాడుతున్న అఖిల భారత కిసాన్ సభలో ప్రజలు విస్తృతంగా చేరి సమస్యల సాధన కోసం పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. . రైతులను, పేదలను, కార్మికులను భూములకు దూరం చేసే విధంగా ప్రభుత్వ విధానాలు కొనసాగుతున్నాయని కాకులను కొట్టి గద్దలకు వేసినట్టుగా కార్పోరేట్ వ్యక్తులకు, భూస్వాములకు, ధనవంతులకు సహకారం చేసే విధంగా సంపదను దోచిపెడు తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతాంగ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు, అమర వీరుల ఆశయాల కనుగుణంగా ఏ ఐ కే ఎస్ పోరాటం చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి బాల్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బాబు నాయక్, సింగల్ విండో డైరెక్టర్ వాలియనాయక్, పాల్గొన్నారు

అంగన్వాడి కేంద్రాలలో పిల్లలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలి

నవతెలంగాణ- వనపర్తి రూరల్

అంగన్వాడి కేంద్రాల లో పిల్లలకు గర్భిణీలకు పౌష్టికాహారం అందించాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు కొంతం గోవర్ధన్ రెడ్డి అన్నారు గురువారం నాడు వనపర్తి జిల్లా పరిధిలోని సవాయిగూడెం గ్రామంలో అంగన్వాడి స్కూల్ ను ఆకస్మికంగా తనిఖీ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ మరియు బాలింత మహిళలకు ప్రభుత్వం ద్వారా అందించే పాలు గుడ్లు, బాలామృతం తప్పకుండా అందించాలని పౌష్టికాహారులతో కూడిన నాణ్యమైన ఆకుకూరలతో కూడిన వేడివేడి భోజనం అందించాలని రక్తహీనతతో బాధపడుతున్న మహిళల పట్ల సిద్ధ వహించాలని ఆశ వర్కర్లతో తగు ఆరోగ్యపరమైన సలహాలు తీసుకోవాలని చిన్నారుల పట్ల అత్యంత శ్రద్ధ పరచాలని ఎత్తు బరువులను ప్రతినెల నమోదు చేయాలని తక్కువ బరువు ఉన్నటువంటి పిల్లలకు అదనపుణ్య త్రిషతో కూడిన భోజనం అందించాలని తెలంగాణ ప్రభుత్వం ఎంతో ఖర్చు చేసి అంగన్వాడీలకు అన్ని రకాలైనటువంటి పోషకాహారాలని అందిస్తుందని కాబట్టి వాటిని దుర్వినియోగపరచకుండా సద్వినియోగం చేసుకోవాలని దేశంలోనే అంగన్వాడి స్కూల్ లకు మంచి పేరు ఉందని కాబట్టి మహిళా స్త్రీ సంక్షేమ అధికారులు తరచుగా సందర్శించాలని గ్రామంలోని బాలింత జ్యోతి గర్భిణి అఖిల అంగన్వాడి ద్వారా పాలు కోడిగుడ్లు భోజనం బాలామృతం ఏ విధంగా ఇస్తున్నారని వారిని అడిగి తెలుసుకున్నారు కోడి గుడ్లు చిన్నగా ఉన్నాయని గ్రామస్తులు ఆగ్రహం చెందారు గుడ్ల కాంట్రాక్టర్ పై చర్య తీసుకోవాలని సిడిపిఓ ను ఆదేశించారు కోడిగుడ్లు 50 గ్రాములు ఉండాలని చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు అంగన్వాడి గదిని ప్రతిరోజు ఫినాయిల్ తో శుభ్రం చేయాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని సంబంధిత అధికారుల పర్యవేక్షణ ఉండాలని ఆయన అన్నారు స్కూల్ నిర్వహణ బాగుందని పిల్లలు ఆరోగ్యంగా ఉషారుగా ఉన్నారని ఆయన అన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిక



నవ తెలంగాణ -వీపనగండ్ల

హైదరాబాదులోని కొల్లాపూర్ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి స్వగృహంలో మండల పరిధిలోని కల్వరాల గ్రామానికి టీడీపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన కార్యకర్తలు రజక సంఘం గ్రామ అధ్యక్షుడు ఎల్లయ్య ఆధ్వర్యంలో సుమారు 30మంది ఎమ్మెల్యే సమక్షంలో పార్టీ కండువా కప్పుకొని గ్రామ సర్పంచ్ రఘునాథ్‌రెడ్డి, తూముకుంట సింగిల్ విండో మాజీ వైస్ చైర్మన్ రవీందర్ రెడ్డి, కల్వరాల గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు సర్దార్ ఆధ్వర్యంలో చేరారు.

ఆత్మకూరు: పట్టణంలో ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్ ఆధ్వర్యంలో 20 మంది యువకులు బీఆర్ఎస్‌లో చేరారు. వారికి ఎమ్మెల్యే కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ సంక్షేమ పథకాలే పార్టీకి శ్రీరామరక్ష అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ గాయత్రి రవికుమార్, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు రవికుమార్ యాదవ్, పట్టణ అధ్యక్షుడు జానకి రాములు, మండల పరిషత్ అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు సింగిల్ విండో చైర్మన్లు, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



కేవీపీఎస్ ఆధ్వర్యంలో రక్తదానం

నవతెలంగాణ- వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని జనరల్ హాస్పిటల్ నందు గురువారం అంబేద్కర్ 152 వ జయంతి సందర్భంగా కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో గురువారం రక్తదాన సేవా కార్యక్రమం నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమానికి ప్రజా వైద్యశాల డైరెక్టర్ మురళీధర్ హాజరయ్యారు కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి దయ్యపు రాధాకృష్ణ మాట్లాడుతూ రక్తదానం అన్నిటికన్నా విలువైందని ఎంతోమంది ప్రాణాలను కాపాడుతుందని రక్తానికి కులం మతం భేదం ఉండదని ఎందరో ప్రాణాలను కాపాడుతుందని ప్రాణాపాయ స్థితిలో ఉన్నటువంటి ఎవరినైనా కాపాడుతుందని మూర?త్వంతో కొందరు మా కులం రక్తమే కావాలంటున్నారని దానివల్ల ప్రాణాలు కోల్పోవడం తప్ప ఏమి ఒరిగేది ఉండదని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా అధ్యక్షుడు గంధం భగత్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఎం వెంకట రాములు ,జిల్లా ఉపాధ్యక్షులు ఘటన శాంతన్న, మల్లేష్, కృష్ణయ్య, వెంకటేష్ ,శరత్, నగేష్, సూర్యనారాయణ, బాబు, జె సత్యనారాయణ, ఉపాధ్యాయులు రాము కుమార్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ కాజా కుతుబ్బుదిన్ వైస్ చైర్మన్ కలంపాష గోనూరు యాదగిరి పాల్గొన్నారు

ముస్లింలకు రంజాన్ కానుకల పంపిణీ



నవతెలంగాణ- కల్వకుర్తి టౌన్
పట్టణంలోని తాసిల్దార్ కార్యాలయం ఆవరణలో గురువారం స్థానిక ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ చేతుల మీదుగా ముస్లింలకు రంజాన్ కానుకలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లింలు రంజాన్ వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని మ తాలకు ఇచ్చిన మాదిరిగానే ముస్లింలకు ప్రత్యేక రంజాన్ కానుకలు అంద జేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మనోహర, మున్సిపల్ చైర్మన్ సత్యం, వైసీపీ గోవర్ధన్, ఆర్డీవో రాజేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో తాగునీటి వసతి కల్పించాలి

- యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంజి యాదవ్

నవ తెలంగాణ -అచ్చంపేట



పట్టణంలోని వంద పడకల ఆస్పత్రి నియోజకవర్గంలోని ఈ ప్రాంతంలో ఏ ఆపద వచ్చిన పేద లకు కనీస సౌకర్యాలు కల్పించకపోవ డంతో ఆస్పత్రికి వచ్చిన రోజులు అవస్థలు పడుతున్నారని యూత్ కాంగ్రెస్ జిల్లా కా ర్యదర్శి అంజి యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం ఆస్పత్రిని సందర్శించారు. కనీసం రోజులకు సాగునీటి వసతి కల్పించలేకపోయారని వాటర్ ట్యాంక్ నిరుపయోగంగా మారిందని తెలిపారు. వందపడకల ఆస్పత్రి ఏర్పాటు చేశామని అధికార పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారు కనీసం రోజుకు తాగునీరు ఏర్పాటు చేయకపోవడం బాధాకరమన్నారు. అధికారులు స్పందించి వసతిని ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు.

బీటీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ



నవ తెలంగాణ- వెల్దండ
మండల పరిధిలోని నారాయణపూర్ గ్రామానికి మజూరైన బీ టి రోడ్డు పనులను మండల వైస్ ఎంపీపీ శాంతి గోపాల్‌నాయక్, గ్రామ సర్పంచ్ అంజి నాయక్ తో కలిసి భూమి పూజ చేసి రోడ్డు పనులు ప్రారంభించారు. గిరిజన సంక్షేమ శాఖ ద్వారా మంజూరైన రూ 2.53 లక్షలతో రోడ్డు నిర్మాణా పనులను త్వరగా పూర్తిచేసి గ్రామస్తులకు చిరకాల కోరికైనా గుత్తి రోడ్డు కల నెరవేరుస్తామన్నారు. రోడ్డు నిర్మాణానికి అవసరమైన నిధుల మంజూరు చేసిన ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్‌కు తండా ప్రజలు ఎల్లకాలం రుణపడి ఉంటారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్, తండా వాసులు శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థికసాయం



నవతెలంగాణ - ఊరుకొండ
మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామానికి చెందిన మాడ్గుల బస వలింగయ్య (70) అనారోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న మాధారం సర్పంచ్ ధ్యాపనిఖిల్ మృతుడి కుటుంబానికి తన ప్రగాఢ సాను భూతి తెలియజేస్తూ.. రూ. 5వేలు ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబానికి అందజేశారు. అదేవిధంగా మండల పరిధిలోని రాచాలపల్లి గ్రామపంచాయతీ 4వ వార్డు సభ్యులు మాడ్గుల శాంతయ్య తండ్రి బసవ లింగయ్య(70) అనా రోగ్యంతో మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ విజయమ్మ పాండు రంగారెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించి తన వంతు సహాయంగా రూ. 5వేలు ఆర్థిక సాయం అందజేశారు. బీఆర్ఎస్ నాయకులు గిరినాయక్ రూ. 3వేల ఆర్థిక సాయం అందజేశారు.కార్యక్రమంలో డీఎస్ఆర్ యువసేన యూత్ ఆసో సియేషన్ సభ్యులు మధు రెడ్డి, శివారెడ్డి, ప్రవీన్, అంజి, హరీష్, పీఏసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, రమేష్‌గౌడ్, వార్డు సభ్యులు నరేష్‌యాదవ్, నర్సింహ తదితరులు ఉన్నారు.

ఆలయ నిర్మాణ పనుల పరిశీలన

నవ తెలంగాణ -వెల్దండ
ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో నిర్మితమవుతున్న మండలంలోని ఘన్‌గట్టు గ్రామ పంచా యతీ పరిధిలోని బద్రిగానితండా హనుమాన్ ఆలయ నిర్మాణ పనులను ఐక్యత ఫౌండేషన్ సభ్యులు గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. త్వరితగతిన దేవాలయ నిర్మాణం పూర్తి చేసి భక్తులకు అందుబాటులోకి తీసుకువస్తామని పేర్కొన్నారు.

వేసవి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలి

- ఎంపీడీవో శ్రీనివాసులు

నవతెలంగాణ- వెల్దండ
జాతీయ ఉపాధి హామీ పథకంలో భాగంగా కూలీకి వెళ్తున్న ప్రతి ఒక్కరూ వేసవి జాగ్రత్తలు తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో శ్రీనివాసులు సూచించారు. గురువారం మండల పరిధిలోని మర్రిగుంతతండా, కేస్లి తండా గ్రామపంచాయతీలను ఎంపీడీవో శ్రీనివాసులు సందర్శించి ఉపాధిహామీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఉపాధి కూలీలతో మాట్లాడుతూ.. కూలీలు ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనులు చేయాలని అప్పుడే వేసవిలో పెంచిన కూలీ బత్యం ప్రతి ఒక్కరికీ అందు తుందన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం పనులు చేయడంతో పాటు వేసవి జాగ్రత్తలు పాటించి ఆరోగ్యం కాపాడుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఉపాధి సిబ్బంది, కూలీలు పాల్గొన్నారు.

దళిత సంఘాల నాయకుల ముందస్తు అరెస్ట్

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో గురువారం తెల్లావారుజామున దళిత సంఘాల నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్ట్ చేసి స్టేషన్‌కు తరిలించారని మాలల చైతన్య సమితి తాలూకా అధ్యక్షు డు ఎర్ర శ్రీనివాసులు, మాల మహానాడు మండల అధ్యక్షుడు ములే కుమార్, యంగంపల్లి తండా సర్పంచ్ గోపినాయక్ అన్నారు. ఈ సందర్భంగా నవతెలంగాణతో తమగోడును వెళ్లబోసుకున్నారు. వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్‌రెడ్డి మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహా విష్కరణ ప్రారంభోత్సవానికి వస్తున్నందున మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులమని పోలీసులు అరెస్ట్ చేశామని చెపుతున్నారని వారు తెలిపారు. అంబేద్కర్ విగ్రహావిష్కరణ రోజే పోలీసులు మమ్మల్ని అరెస్టు చేయడం గల కారమణం ఏమిటని వారు ప్రశ్నించారు. ఇలాంటివి మరొకసారి పునరా వృత్తం కావొద్దని వారు హెచ్చరించారు. దళిత నాయకుల అక్రమ అరెస్ట్‌పై స్థాని క ఎస్సై రమేష్‌రెడ్డిని వివరణ కోరగా మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్ర ఆవిష్కరణలో భాగంగా ఏమైనా సంఘటనలు జరుగుతాయని ఇంటలిజెన్స్ సమాచారం ఉండడంతో పోలీస్‌స్టేషన్‌కు తీసుకొచ్చి వెంటనే వదిలి పెట్టామని ఎస్సై తెలిపారు.



మంత్రి సమక్షంలో బాధ్యతల స్వీకరణ

కల్వకుర్తి: కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్‌కు పాలకవర్గాన్ని నియమిస్తూ ఇటీవల ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు గురువారం పట్టణంలోని సాయిబాలాజీ ఫంక్షన్‌హాల్‌లో జరిగిన కార్యక్రమంలో వ్యవసాయ శాఖమంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి సమక్షంలో పాలకవర్గ సభ్యులు బాధ్యతలను స్వీకరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా సింగం విజయ్‌గౌడ్, వైస్‌చైర్మన్‌గా మంద రాజేందర్‌రెడ్డితో ఎనిమిదిమందితోపాటు పలువురు డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. మార్కెట్ కమిటీ పాలకవర్గం సభ్యులు రైతులకు సేవలందించేందుకు కృషిచేయాలని కోరారు. వారికి అందుబాటులో ఉండి పండించిన పంటకు గిట్టుబాటు ధర అందించే విధంగా కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, జైపాల్‌యాదవ్, గువ్వల బాలరాజు ఎంపీపీ మనోహర, వైస్ ఎంపీపీ కొందూరు గోవర్ధన్ ప్రజాప్రతినిధులు పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.



మెరుగైన జీవనోపాధికి కలిసి పనిచేద్దాం



- కలెక్టర్ పి. ఉదయ్ కుమార్

నవ తెలంగాణ -అచ్చంపేట
చెంచు పెంటల్లో జీవించే మహిళలు, పిల్లలకు మెరుగైన జీవన ఉపాధి, విద్య, ఆరోగ్యం కోసం ప్రభుత్వ యంత్రాంగంతోపాటు స్వచ్ఛంద సంస్థలు ప్రజాప్రతినిధులు కలిసి సమన్వయంతో పనిచేసే వారి జీవన నైపుణ్యాలను మెరుగుపరచుదామని కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ అన్నారు. గురువారం అచ్చంపేట ఎంపీడీవో కార్యాలయ సమావేశంలో జిల్లాలోని చెంచుపెంటలో నివసించే మహిళలు, పిల్లల పోషణ ఆరోగ్యం రక్తహీనత చిరుధాన్యాల ప్రాముఖ్యత బాల్యవివాహాలపై మహిళా శిశు సంక్షేమశాఖ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ వైద్య ఆరోగ్యశాఖ గ్రామీణ అభివృద్ధి శాఖ, ఆర్‌డీటీ, కోనేరు, స్వార్డ్, శ్రామికవికాస కేంద్రం,హెంప్ స్వచ్ఛంద సంస్థలు, అంగన్వాడీ కార్యకర్తలు సర్పంచులతో సమన్వయ సమావేశాన్ని మండల పరిషత్‌లో నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కలెక్టర్ పి ఉదయ్‌కుమార్ మాట్లాడుతూ.. జిల్లాలోని చెంచుపెంటల్లో నివసించే మహిళలు పిల్లల ఆరోగ్యం విద్య జీవన నైపుణ్యాలను మెరుగుపరిచేందుకు సంబంధిత శాఖలతో పాటు స్వచ్ఛంద సంస్థల సహకారంతో వారి జీవన నైపుణ్యాలను మరింతగా మెరుగుపరిచేందుకు కలిసి కృషి చేద్దామని కలెక్టర్ కోరారు. ముఖ్యంగా వివిధ ఆరోగ్య, ఆర్థిక సమస్యలకు మూలకారణం రక్తహీనత ప్రధానమని చెప్పారు. ఈ రక్తహీనత సమస్యను ఉమ్మడిగా కలిసి పనిచేసి జిల్లా నుంచి రక్తహీనత సమస్యను పారద్రోల వచ్చని తెలియజేశారు. అదేవిధంగా ఇప్పటి వరకు జిల్లాలో ఉన్న 175మంది స్యాం, 612 మ్యాం పిల్లలకు వైద్య పరీ క్షలు నిర్వహించి ఎన్ఆర్‌సీకి పంపడం లేదా హైదరాబాద్‌లోని ప్రముఖ ఆస్పత్రికి పంపించి వైద్యం చేయించాల్సిందిగా సూచించారు. ప్రతి అంగన్వాడీలో న్యూట్రీ గార్డెన్ నెలకొల్పాలని అందుకు విత్తనాల సరఫరా బాధ్యత గ్రామీణాభివృద్ధి, వ్యవ సాయ శాఖల నుంచి ఏర్పాటుచేస్తామని తెలిపారు. అంగన్వాడీకి సరైన స్థలం లేనిచోట ఆ గ్రామ నర్సరీల్లో ఈ కిచెన్‌గార్డెన్‌ను నెలకొల్పాలని ఆదేశించారు. అంతకు ముందు ఆయా స్వచ్ఛంద సంస్థలు ఏజెన్సీ ప్రాంతాల ప్రజలకు అమలు చేస్తున్న పథకాల వివరాలను అడిగి తెలుసుకున్నారు. బల్మూర్, వటువర్లపల్లి సర్పంచులు మాట్లాడుతూ చెంచుపెంటల గ్రామస్థాయిలో ప్రభుత్వ పరంగా అందాల్సిన మెరు గైన సేవలు అందడం లేదని కలెక్టర్ దృష్టికి వారు తీసుకువచ్చారు. సమస్యల పరిష్కరించేందుకు కృషిచేస్తామని అంగన్వాడీల్లో ఖాళీలు భర్తీకి కోర్టు పరిధిలో సమస్య ఉందని, రానున్న రోజుల్లో పరిష్కారం అవుతుందని తెలిపారు. ఈ సమా వేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి రోహిత్ గోపిడి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి వెంకటలక్ష్మి, జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్మన్ వై లక్ష్మణరావు, గిరిజన సంక్షేమ శాఖ సహాయ అధికారి కమలాకర్ రెడ్డి, జెడ్పీటీసీ మంత్యానాయక్, డిప్యూటీ డీఎంహెచ్‌వో తారాసింగ్, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు కోనేరు సలీం, ఆర్‌డీటీ రీజనల్ మేనేజర్ పుష్ప, స్వార్డ్ ప్రతినిధి రహమాన్, సఖి కో-ఆర్డినేటర్ సునీత, పోషక అభియాన్ కో-ఆర్డినేటర్ విజ్ఞాన్, సీడీపీవోలు, అంగన్వాడీ టీచర్లు, ట్రైబల్ వెల్ఫేర్ టీచర్లు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

యురేనియం తవ్వకాలలో బీజేపీ ద్వంద వైఖరి వీడాలి



నవతెలంగాణ -అచ్చంపేట
నల్లమల్ల ప్రాంతంలో యురేనియం తవ్వకాలలో బీజేపీ పార్టీ ద్వంద వైఖరి వీడాలనీ, యురేనియం తవ్వకాలను రాష్ట్ర ప్రభుత్వం అడ్డుకుంటుందని ప్రకటించిన రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్ నల్లమల్ల ప్రజలకు క్షమాపణ చెప్పాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గసభ్యులు ఎల్ దేశ్యానాయక్ అన్నారు. సీపీఎం పార్టీ, గిరిజన సంఘం కార్మిక సంఘాల ఆధ్వర్యంలో తవ్వకాల పేరుతో చేసిన ప్రకటనకు నిరసనగా అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద గురువారం నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా దేశ నాయక్, గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి శంకర్‌నాయక్, మాట్లాడారు.. నల్లమల్ల ప్రజల తరపున వామపక్ష పార్టీలు సీపీఎం, ప్రజా సంఘాలు గిరిజన సంఘాలు యురేనియం తవ్వకాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తామని ప్రజలకు అండగా ఉంటామన్నారు. నల్లమల్ల ప్రాంతాన్ని రక్షించుకోవడంకోసం గతంలో యురేనియం తవ్వకాల పేరుతో అడవులలో వేసిన బోర్లను సీపీఎం పార్టీగా, గిరిజన సంఘాలుగా ప్రజాసంఘాలుగా ఆదుకోవడం జరిగిందన్నారు. యురోనియం తవ్వకాలు చేపడతామని ప్రకటన వచ్చినప్పుడల్లా పోరాటం చేసి నల్లమల్ల అడవుల్లో నివాసం ఉంటున్న ప్రజలకు మనో ధైర్యాన్ని కల్పించామని తెలిపారు. ఈ ప్రాంత ప్రజల తరపున గిరిజనుల తరఫున పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు. నల్లమల అడవులను రక్షించుకుంటామని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రయ్య, జంగయ్య, కృష్ణయ్య, గిరిజన సంఘం నాయకులు దగ్గునాయక్, రాములు నాయక్, తావుర్యా నాయక్, కార్మిక సంఘాలు నాయకులు జంగయ్య చంద్రయ్య, బక్కయ్య, రాము, పెద్దజంగయ్య, నిరంజన్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

టీఆర్ఎస్ కార్యకర్తలే.. తమ బలగం

- తొమ్మిదేళ్ల ఏళ్ల పాలనలో అన్ని రంగాల అభివృద్ధి
- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- కల్వకుర్తి
కార్యకర్తలే పార్టీకి బలగం లాంటి వారిని వారే తమ బలమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. తొమ్మిదేళ్ల కేసీఆర్ పాలనలో విద్యా, వైద్యం, సాగునీరు, తాగునీరు, విద్యుత్ తదితర రంగాలు ఎంతో పురోగతి సాధించాలని ఆయన చెప్పారు. కల్వకుర్తి పట్టణంలోని సాయిబాలాజీ ఫంక్షన్ హాల్‌లో గురువారం జరిగిన బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని ప్రసంగించారు. రాష్ట్రంలో కొత్త జిల్లాల ఏర్పాటుతో కలెక్టర్లు, ఉద్యోగులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలందిస్తున్నారని చెప్పారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికోసం అహర్నిశలు శ్రమిస్తున్నామని అన్నారు. పార్టీలో చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు కూర్చొని మాట్లాడుకుంటే సమస్యలు వాటి అంతట అవే పరిష్కారమ వుతాయన్నారు. ప్రతి నియోజకవర్గంలో 50వేల నుంచి 70వేల వరకు కార్యకర్తలు ఉన్న ఏకైక పార్టీ అని గుర్తు చేశారు. రైతుబంధు, రైతు బీమా లాంటి పథకాలు రైతులకు ఎంతో మేలు చేస్తున్నాయని రైతు బీమా పథకం ద్వారా కేవలం 10రోజు ల్లో రూ. 5 లక్షల రూపాయలు మంజూరవుతున్నాయని చెప్పారు. ఎన్నికలు ఎప్పుడు జరిగినా మూడోసారి కేసీఆర్ నాయకత్వంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ప్రజల వ్యక్తిగత అభివృద్ధి లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తుందని చెప్పారు. తెలంగాణ రాష్ట్రంలో కష్టం చేసుకునే ప్రతి ఒక్కరికీ ప్రభుత్వం ఉపాధి అవకాశాలు కల్పిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగర్ కర్నూల్ ఎంపీ రాములు, ఎమ్మెల్యేలు లక్ష్మారెడ్డి, జైపాల్‌యాదవ్, గువ్వల బాలరాజు, మార్కెట్ చైర్మన్ విజయ్ గౌడ్, ఎంపీపీ మనోహర, వైసీపీ కొండూరు గోవర్ధన్, వైస్ చైర్మన్ మంద రాజేందర్ రెడ్డి, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు కౌన్సిలర్లు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచంలోనే గొప్ప మేధావి అంబేద్కర్

- వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి



నవతెలంగాణ- కొల్లాపూర్
ప్రపంచంలోనే గొప్ప మేధావి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి కొనియాడారు. గురువారం మండల పరిధిలోని అంకిరావుపల్లిలో అంబేద్కర్ నూతన విగ్రహా విష్కరణ, నార్లాపూర్ ముక్కుడిగుండం బ్రిడ్జి, ఎస్టీ ఎస్ డీఎఫ్ అంచనా నిధులు రూ. 9 కోట్లతో చేపట్టనున్న బ్రిడ్జి పనులకు శంకుస్థాపన చేసి పనులు ప్రారంభించారు ఏలూరులో గిరిజన సంక్షేమ శాఖ ఆరోగ్య కేంద్రం ఎన్‌హెచ్ఎం నిధులతో 16 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఆరోగ్య ఉపకేంద్రాన్ని మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి, ఎంపీ రాములు, ఎమ్మెల్యే బీరం హర్షవ ర్ధన్‌రెడ్డి, కలెక్టర్ ఉదయ్ కుమార్, జెడ్పీ చైర్‌పర్సన్ శాంతికుమారి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. అంబేద్కర్ జీవితాన్ని చూసి అర్థంచేసుకోవాలని ప్రపంచానికే విజ్ఞానాన్ని అందించిన గొప్ప మహనీయుడు అంబేద్కర్ అని అన్నారు. అన్నివర్గాల మధ్య సఖ్యత చేసుకొని ఆచరించడం కోసం మహనీయుల విగ్రహాలు పెట్టుకుంటామన్నారు. తెలంగాణలో ఇంటింటికీ సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామన్నారు. కేసీఆర్ విద్యకు అత్యధిక ప్రాధాన్య ఇచ్చి దేశంలోనే ఎక్కడ లేని విధంగా వెయ్యికిపైగా ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ రెసిడెన్సియల్ ఏర్పాటు చేశారన్నారు. అన్ని వర్గాల నిరుపేదలకు సంక్షేమ ఫలాలు అందేవిధంగా పనిచేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు. కేంద్రంలో ఉన్న సర్కారు రాజ్యాంగ పూర్తికే భిన్నంగా వెనకటి కులాలపరంగా మతాలపరంగా విభజించి చిన్న పెద్దల అన్న తేడా బిజెపి తీసుకొచ్చేది బిజెపి సిద్ధాంతం అన్నారు. దేశంలోన ప్రజల ఆస్తులను ఆదాని అంబానీకి అప్పగిస్తున్నారని విమర్శించారు. తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ హయాంలో అన్ని సంక్షేమ పథకాలు అమలు పరుస్తున్నా మన్నారు. బ్రిడ్జి నిర్మాణం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. పోడు భూములా రైతులకు కేసీఆర్ మీ కోరిక నెర వేరుస్తారని అక్కడ ఉన్న రైతులకు తెలిపారు. ఆరోగ్య కేంద్రం వద్ద డ్వాక్రా మ హిళ సంఘాలకు కూర్చునేందుకు భవన నిర్మాణం లేదని తెలియజేయడంతో అక్కడే ఉన్న కలెక్టర్‌కు రూ. 7 లక్షల రూపాయలను నిధులు మంజూరు చే యాల్సిందిగా వారికి తెలియజేశారు. ఈ కార్యక్రమాలలో బీఆర్ఎస్ ప్రజా ప్రతినిధులు, ఆయా శాఖల అధికారులు, ఇంజనీర్లు, డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

అగ్నిమాపక నివారణ పద్ధతులు పాటించాలి

- కలెక్టర్ వల్లూరు క్రాంతి



నవతెలంగాణ -ధరూర్
అగ్ని ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్తలు, అగ్ని మాపక నివారణ పద్ధతులు ప్రతి ఒక్కరూ పాటించాలని కలెక్టర్ వల్లూరు క్రాంతి అన్నారు. బుధవారం కలెక్టర్‌ఛాంబర్‌లో తెలంగాణా రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల అగ్నిమాపక వారోత్సవాలు ఈ నెల (14 నుంచి 20 వరకు) సంబంధించిన "అగ్ని ప్రమాదాలను అరికడ దాం, జాతి సంపదను పెంపొందిదాం " పోస్టర్‌ను జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లా డుతూ.. నిషేధించబడిన ప్రదేశాలలో పొగతాగడం, విద్యుత్ ఉపకరణాలలో స్పార్కులు, షార్ట్ సర్క్యూట్, ఓవర్ లోడింగ్, లూజు వైరింగ్‌వల్ల మండే స్వభావం గల పదార్థాలు లీక్ కావడం, పొర్లటం వల్ల, వెల్డింగ్/కటింగ్ /సోల్డరింగ్ మరియు ఇతర వేడిమిని పుట్టించే పనులు, పరిశ్రమలోని యంత్రాలను సరిగ్గా మేంటైన్ చేయకపోవడం. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోకపోవటంతో అగ్ని ప్రమా దాలు జరిగే అవకాశం ఉందని తెలిపారు. విద్యుత్ ఉపకరణాల పనితీరు ను తరుచుగా పర్యవేక్షించాలన్నారు. లీక్ అయి పొర్లిన మం డే పదార్థాలను వెంటనే తుడిచి శుభ్రంచేసి అగ్ని నిరోధక చర్యలు చేపట్టాలన్నారు. రసాయనాలను ఒక దగ్గర కాకుండా, వేరు వేరుగా నిల్వ చేయాలనీ, రసాయనిక ప్రమాదాలు జరిగినపుడు సూచనలు పాటించాలని తెలి పారు. వెల్డింగ్ కటింగ్, సోల్డరింగ్ పనులు చేసేటప్పుడు ఖచ్చితంగా అనుమతి తీసుకోవాలన్నారు. అగ్ని సహా యకుడి పర్యవేక్షణలో జరపాలని, అగ్నిమాపక సాధనాలను ఎల్లవేళలా పనిచేసే విధంగా ఉంచాలని తెలిపారు. జిల్లాలో అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, హాస్పి టల్స్, స్కూల్స్, కాలేజీలలో అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించాలని తెలిపా రు. ఫైర్ డ్రిల్లులను మూడు నెలల కొకసారి క్రమం తప్ప కుండా నిర్వహిం చాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అగ్ని మాపక అధికారి శ్రీదాసు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మంత్రి నిరంజన్ రెడ్డి, ఎంపీ రాములుకు సన్మానం



నవ తెలంగాణ -వెల్దండ
కల్వకుర్తి పట్టణంలో నిర్వహించే బీఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమానికి హాజరవుతున్న జిల్లా మంత్రి నిరంజన్ రెడ్డికి, నాగర్ కర్నూల్ ఎంపీ పోతుగంటి రాములు కు వెల్దండ పరిధిలోని రాఘాయిపల్లిలో బీఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు గోలీ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో గురువారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి, ఎంపీలకు పూలమాలలు వేసి శాలు వా కప్పి ఘనంగా సత్కరించారు. ప్రతి నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేయా లని వారిని కోరారు. కార్యక్రమంలో సింగిల్ విండో డైరెక్టర్ నాగులునాయక్, సర్పంచ్ గోరటి శ్రీను, మోతిలాల్, వెంకటయ్యగౌడ్, రామ స్వామి, రూపం వెంకట్ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి, తదితర మండల నాయకులు పాల్గొన్నారు.

కంటివెలుగును సద్వినియోగం చేసుకోవాలి

కోడేరు: కంటి వెలుగును సద్వినియోగం చేసుకోవాలని బాడుగదిన్నె సర్పంచ్ సువర్ణ అన్నారు. గురువారం బాడుగ దిన్నె గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి ఎందరికో వెలుగులు నింపిందని ఆమె అన్నారు. ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, గ్రామస్తులు ఉన్నారు.



సామాజిక న్యాయం కోసం పోరాడుదాం: సీఐటీయూ



నవతెలంగాణ- ధరూర్
దేశంలో బీజేపీ ప్రభుత్వం చేస్తున్న అరాచాకాలకు వ్యతిరేకంగా సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తామని సీఐటీయూ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఏ వెంకటస్వామి అన్నారు. గురువారం వాక్‌ఫర్ సోషల్ జస్టిస్ సామాజిక న్యాయం కోసం సీఐటీయూ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా జిల్లాలో కలెక్టర్ కార్యాలయంలో పాదయాత్రగావెళ్లి ఏవో యాదగిరికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. ఏప్రిల్ 6నుంచి 14 వరకు సామాజిక న్యాయ వారోత్సవాలు నిర్వహించడం జరిగిందని 6న సీఐటీయూ వ్యవస్థాపక నాయకులు దేశంలో సామాజిక న్యాయంకోసం కార్మికవర్గాన్ని ఐక్యం చేసినటువంటి వ్యక్తి బీటీ రణదీవే వర్ధంతి అలాగే 11న సామాజిక ఉద్యమ నేత జ్యోతి బాపూలే జయంతి, ఏప్రిల్ 14న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వరకు జిల్లాలలో వర్ధంతులు, జయంతులు నిర్వహించి ఆ మహనీయుల ఆశయ సాధన కోసం సామాజిక న్యాయ సాధనే లక్ష్యంగా కుల వివక్ష అణచివేత దోపిడీలకు వ్యతిరేకంగా పోరాటంతోపాటు రాజ్యాంగాన్ని సామాజిక న్యాయాన్ని కాపాడుకోవాలని అన్నారు. దేశంలో రెండోసారి అధికా రంలోకి వచ్చిన బీజేపీ దళితులు, గిరిజ నులు, మైనార్టీలు మహిళలు సామాజిక శక్తులపై మేధావులపై ప్రశ్నించే వ్యక్తులపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. అలాగే మతం పేరుతో దేశభక్తి ముసు గులో జాతీయ భావాలు మత విద్వేషాలు రెచ్చగొడుతూ ప్రజలు మధ్య చిచ్చు పెడుతుందని అన్నారు. జాతీయ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా తన తాబేదారులకు కట్టబెడుతుందని అన్నారు. దేశంలో సంవత్సరాల తరబడి ఎన్నో పోరాటాల ఉద్యమాల ద్వారా కార్మిక వర్గం సాధించుకున్న కార్మిక చట్టాలను సైతం నాలుగు లేబర్ కోడులుగా మార్చి కార్మికులను కట్టుబానిసలుగా మార్చేస్తుందని వ్యవసాయచట్టాలు తీసుకొ చ్చి మొత్తం రైతంగానే వ్యవసాయం నుంచి గెంటి వేసే ప్రయత్నం చేస్తుందని అన్నారు. ఈ దుర్మార్గమైన విధానాలను కార్మికులు ప్రజలు ప్రతిఘటించాలని అన్నారు. సమాజంలోని అన్ని రకాల పీడన దోపిడీల నుండి సంపూర్ణ విముక్తి కోసం సీఐటీయూ నిలబడుతుందని ప్రజాస్వామ్యం లౌకికతత్వం సామాజిక న్యాయం మతసామరస్యం ఫెడరలిజం వంటి రాజ్యాంగంలోని ఉన్న మూలస్తంభాలను రక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రామకృష్ణ, నరసింహ, మల్లేష్, వెంకటేశ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

పేట డీపీఆర్ఓగా భీమ్‌కుమార్



నారాయణపేట టౌన్ : నారాయణపేట జిల్లాకు డీపీఆర్ ఓ గా భీమ్ కుమార్ గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. నారాయణపేటలో ఇన్‌చార్జి డీపీఆర్‌ఓగా ఉన్న సీతారాంనాయక్ నాగర్‌కర్నూల్ జిల్లాకు వెళ్లారు. ఈ సందర్భంగా ఏ ర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డీపీఆర్ఓ చేసిన సేవలను గుర్తు చేశారు. ప్రభుత్వ ఉద్యోగులకు స్థానచలనం, పదవీ విరమణ తప్పదని అన్నారు. విలేకరులు సీతారాం నాయక్‌ను శాలువాతో ఘనంగా సన్మాంచారు.

కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ



నారాయణపేట టౌన్ : జిల్లా కేంద్రంలోని ఆర్డీవో కార్యాలయంలో గురువారం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ పథకాలలో పేదింటి ఆడపిల్లల పెళ్లిళ్లకు ఇబ్బంది కాకూడదని కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకం కింద రూ. ఒక లక్ష 116 అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తాహసీల్దార్ దానయ్య, ,జెడ్పీటీసీ అంజలి రాములు ముదిరాజ్, ఏఎంసీ చైర్ పర్సన్ ఎం జ్యోతి రాజు, మున్సిపల్ చైర్ పర్సన్, వైస్ చైర్మన్, వివిధ వార్డు కౌన్సిలర్లు వరలక్ష్మి కథలప్ప, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు విజయ సాగర్, ఎస్ఎల్‌డీసీ మాజీ ప్రిన్సిపాల్ సుదర్శన్ రెడ్డి, కథలప్ప (కార్తీక్) వినోద్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ కన్నా జగదీష్, బీఆర్ఎస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయాలి : కలెక్టర్

- డెలివరీ రూంల పనులను పూర్తి చేయాలి
- తరగతి గదులు పరిశుభ్రంగా ఉండాలి
- ఉపాద్యాయులు సమయ పాలన పాటించాలి
- కలెక్టర్ కోయ శ్రీహర్ష



నర్వ : ఆస్పత్రి మరమతుల పనులను పరిశీలించి, డెలివరీ రూంలకు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష సూచించారు. గురువారం నర్వమండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నారాయణపేట ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మండలకేంద్రంతో పాటు మండలంలోని పెద్ద కడుమూరు ప్రభుత్వ పాఠశా లలో జరుగుతున్న మన ఊరు మనబడి పనులను పరిశీలి ంచారు. తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచి ంచారు. ఈ సందర్భగా పనులను పర్యవేక్షించి పనులలో జాప్యం వహించరాదన్నారు. డైనింగ్‌హాల్ పనులను త్వరగా పూర్తిచేయలన్నారు. ప్రభుత్వం అందిస్తున్న విద్యాబోధన ఉపక రణలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో 49 ఉన్నత పాఠశాలలకు ఇంట్రక్టీవ్ ఫ్లాట్ ప్యానెల్ (డిజిటల్ టివి)లను మన ఊరు - మన బడి పాఠశాలలకు అందించడం జరిగిందని, వాటిని వెంటనే ఫిటింగ్ చేయించాలని పేర్కొన్నారు. అనంతరం తాహసీల్దార్ కార్యాలయం లో ప్రజావాణి నిర్వహించి ప్రజల నుంచి వచ్చిన ఫిర్యాదులను తాహసీల్దార్ ద యాకర్ రెడ్డితో కలిసి స్వీకరించారు. ఫిర్యాదులను తక్షణమే పరిశీలించి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి ,తాహసీల్దార్ దయాకర్ రెడ్డి, ఎంపీడీఓ రమేష్ కుమార్, ఆర్ఐ అమరెందర్, ఏఈ శ్రీకాంత్, ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

బంగారు భవిష్యత్‌కు 'మన ఊరు - మన బడి'

- విద్యాశాఖ సెక్టోరల్ జిల్లా అధికారి శ్రీనివాస్



ఊట్కూర్ : విద్యార్థుల బంగరు భవిష్యత్‌కు మన ఊరు - మనబడి కార్యక్రమం అని జిల్లా విద్యాశాఖ సెక్టోరల్ అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. గురువారం మండల ంలోని బిజ్వార్ గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల , మండల పరిషత్ పాఠశాలలో మన ఊరు - మనబడి కార్యక్రమం కింద చేపడ్తున్న పనులను ఆయన పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 'మన ఊరు-మన బడి' ద్వారా చేపడుతున్న పనులకు తోడు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా తొలిమెట్టు కార్యక్రమాన్ని రాష్ట్ర విద్యా శాఖ ప్రారంబించిందన్నారు. పాఠశాలలో విద్యార్థుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు సమ్మేటివ్ అసిస్మెంట్ పరీక్షల్లో హాజరయ్యే విధంగా కృషి చేయాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఉపాద్యాయులు సమయ పాలన పాటించాలని ఆదేశించారు.పాఠశాలలో అక్కడ ఉన్న మధ్యాహ్న భోజనం గదిని పరిశీలించి పనులను పది రోజుల్లో పూర్తి చేయాలని అన్నారు. విద్యా ర్థుల హాజరుశాతాన్ని పెంచాలని, నాణ్యమైన బోధన అందించాలని పేర్కొన్నారు. విద్యార్థుల స్థాయికి అనుగుణంగా ఉపాధ్యాయులు టీచింగ్, లెర్నింగ్‌కు సంబంధించిన బోధనోపకరణలు, పాఠ్య ప్రణాళికలను రూపొందించుకోవాలన్నారు. విద్యా ప్రమాణాల మెరుగుకు రాష్ట్ర ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపడ్తుందని పేర్కొన్నారు.స్కూల్ మేనే జ్మెంట్ కమిటీలు మన ఊరు-మన బడి పనులు పక్షంలోగా పూర్తి చేయల న్నారు. కార్యక్రమంలోప్రధానోపాధ్యాయులు ధనుంజయ, బస్వేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : ట్రాఫిక్ ఎస్ఐ



మల్దకల్ /దరూర్ : గద్వాల్ పట్టణ పట్టణం పతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటించి, ప్రమాదాల నివారణకు సహకరించాలాని గద్వాల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ విజయ్ భాస్కర్ వాహనాదారులకు సూచించారు. గురువారం గద్వాల పట్టణ కేంద్రంలోని గాంధీచౌక్ పరిధిలోని తన ట్రాఫిక్ సిబ్బందితో కలిసి వాహన తనిఖీలు నిర్వహించి, ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ ఎస్సై మాట్లాడుతూ.. వాహనాలు నడిపే వారు డ్రైవింగ్ లైసెన్స్, ఫిట్‌నెస్, ప్రతి ఒక్కరూ రవాణా శాఖ నిబ ంధనలు పాటించాలన్నారు. ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘిస్తే జరిమానాతోపాటు జైలు శిక్ష తప్పదన్నారు. అతివేగం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగి పలువురు మృత్యువాత పడడంతోపాటు ఎందరో క్షతగా త్రులయ్యారని ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. మద్యం సేవించి వాహనం నడపవద్దని,జిల్లాలో ప్రతినిత్యం డ్రంక్ డ్రైవ్ తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. మైనర్లకు వాహనాలివ్వొద్దని, ఒకవేళ వాహనాలు ఇస్తే తల్లిదండ్రులతో పాటు వాహన ఆ1క్2 వేగంగా వెళ్తే జరిమానాలు తప్పవని హెచ్చరించారు. వాహనదారులు ఖచ్చితంగా ధ్రువపత్రాలు కలిగి ఉండాలని సూచించారు. విద్యార్థులు ట్రాఫిక్ నిబంధనలు తెలుసుకోవడంతో పాటు వాటిని పాటించి ఇతరులకు అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సిబ్బంది శివ కుమార్, సుధాకర్, రామకృష్ణ, బలరాం, కృష్ణ నాయుడు, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలి

- ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ





ధన్వాడ : ఇథనాల్ కెమికల్ ఫ్యాక్టరీని రద్దు చేయాలని చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ డిమాండ్ చేసింది. చిత్తనూర్ ఇథనాల్ కంపెనీ వ్యతిరేక పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 18న ధన్వాడ మండల కేంద్రంలో చేపట్టనున్న ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఇథనాల్ కంపెనీ నుంచి వెలువడే వ్యర్థాలతో నీరు, గాలి, భూములు కలుషితమవుతున్నాయన్నారు. ఈ కంపెనీ నుంచి వెలువడే వ్యర్థాలు మన్నె వాగులో కలవడం ద్వారా మన్నెవాగు నుంచి ఊక చెట్టు వాగులో కలిసి చాలా గ్రామాల్లో భూగర్భ జలాలు, సాగునీరు, తాగునీరు కలుషితమై మనుషులు, జీవకోటి ప్రాణాలకు ముప్పు ఏర్పడుతుందని పేర్కొన్నారు. సాగు, తాగు నీటి కోసం ఏర్పాటు చేసిన కోయిల్ సాగర్ ప్రాజెక్టు నుంచి అక్రమంగా నీళ్ల తరలించడం ద్వారా పంట పొలాలకు రైతులకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రజాభిప్రాయ సేకరణ జరుప కుండా అక్రమంగా చట్ట వ్యతిరేకంగా నిర్మిస్తున్న ఈథనల్, థర్మల్ పవర్ ప్లాంటు పనులు వెంటనే నిలిపి వేయాలని యంనొనిపల్లి, గున్ముక్ల, కంసాన్పల్లి, ధన్వాడ వివిధ గ్రామాల్లో ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చక్రవర్తి, బండారి లక్ష్మయ్య, గందం రాములు, రామ చంద్రయ్య, మధు, బీ మల్లేష్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

నేటి అంబేద్కర్ జయంతిని..
జయప్రదం చేయండి

ఊట్కూర్ : మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ భవనం వద్ద శుక్రవారం ఉదయం 9:30 గంటలకు డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ జయంతి నిర్వహించనున్నట్లు స్థానిక పంచాయతీ కార్యదర్శి సుమారెడ్డి గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ కార్యక్రమానికి స్థానిక ప్రజాప్రతినిధులు చౌక ధర దుకాణం డీలర్లు, ఆశా కార్యకర్తలు , అంగన్వాడీ టీచర్లు, మహిళలు, సమైక్య సభ్యులు, ప్రజలుఅధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు.

మాంటిస్సోరి పాఠశాలలో లారెన్స్ డే





అలంపూర్ : అలంపూరు పట్టణంలోని మాంటిస్సోరి పాఠశాలలో గురువారం లారెన్స్‌డేను ఘనంగా నిర్వహించారు. 2022-23 విద్యాసం వత్సరంలో అత్యుత్తమ ప్రతిభను కనబరచిన విద్యార్థినీ, విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ.నాగలక్ష్మి బహుమతులను ప్రదానం చేశారు. ఈ వేడుకల్లో భాగంగా బెస్ట్ స్టూడెంట్ అవార్డులు, అకాడమిక్ ఎక్సలెన్స్ అవార్డులు, ఫిజిక్స్ టాపర్స్, కెమీష్టీ టాపర్స్, బయో టాపర్స్, మ్యాథ్ టాపర్స్, ఐఐటీ టాపర్స్, బెస్ట్ ఇంగ్లీష్ రీడర్స్, బెస్ట్ తెలుగు రీడర్స్, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ ఇంగ్లీష్, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ తెలుగు, బెస్ట్ క్యాలిగ్రఫి ఇన్ హిందీ పాఠశాల కరస్పాండెంట్ కే.ఎస్.వీ రవి ప్రకాశ్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పీ.నాగలక్ష్మి సర్టిఫికెట్లతో, పుస్తకాలను, మెమోంటోలను అందజేశారు. ఈ విద్యాసంవత్సరంలో క్రీడల్లో విశేష నైపుణ్యం కనబర్చిన విద్యార్థిని, విద్యార్థులకు నాలుగు హౌస్‌లుగా విభజించి ఆటల పోటీలు నిర్వహించారు. ఆయా హౌస్ లకు క్రికెట్, వాలిబాల్, హ్యాండ్ బాల్, ఫుట్ బాల్, బాస్కెట్ బాల్, కోకో, టెన్నీ కాయింట్, కబడ్డీ, త్రో బాల్ అథెలిటిక్స్ 100, 400 పరుగులు రిలే, బెస్ట్ ప్రిఫెక్ట్, బెస్ట్ ప్లేయర్ ఆఫ్ ద హౌస్, బెస్ట్ హౌస్‌ఆఫ్ ద ఇయర్ వీటిలో గెలుపొందిన విద్యార్థులకు సీనియర్ ఉపాధ్యాయులు మెడల్స్, సర్టిఫికేట్‌లు, కప్‌లను ప్రదానం చేశారు. ఈ సం దర్భంగా పాఠశాల కరస్పాండెంట్ కే.ఎస్.వీ రవిప్రకాశ్ మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో పోటీతత్వం పెరిగిపోయిందని అన్నారు. ప్రతి విద్యార్థి పాఠశాల స్థాయినుంచి వివధ పోటీల్లో పాల్గొనాలన్నారు.ప్రధానో పాధ్యాయురాలు మాట్లాడుతూ క్రీడలు మానసిక వికాసంతో పాటు శారీరక వికాసానికి దోహదం చేస్తాయని అన్నారు.

బదిలీలు, పదోన్నతులు కల్పించాలి : టీఎస్‌యూటీఎఫ్



నారాయణపేట టౌన్ : టీఎస్ యూటీఎఫ్ 10వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఎమ్మార్సీ ఆవరణలో గురువారం జెండావిష్కరణ చేశారు. అనంతరం ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ సందర్భంగా టీఎస్ యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి కే.బాలాజీ మాట్లాడుతూ ఈ వేసవి సెలవులలో ప్రభుత్వం బదిలీలు, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. గత ఎనిమిది సంవత్సరాలుగా బదిలీలు, పదోన్నతులు లేక ఉపాధ్యాయులు మానసిక ఆందోళ నలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపా ధ్యా యుల బదిలీలపై హైకోర్టులో నడుస్తున్న కేసు జూన్ 13వ తేదీ వరకు వాయిదా పడటం విచార కరమని అన్నారు.ఒకవేళ అది సాధ్యం కానీ పక్షం లో తా త్కా లిక ప్రతిపాదికన పదోన్నతులు కల్పిం చాలని అ న్నారు. 8 సంవత్సరాల నుంచి పదోన్న తులు లేక అ ర్హులైన ఉపాధ్యాయులు నష్టపోతున్నారని పాఠ శాలలో ఖాళీలతో విద్యార్థులకు నష్టం వాటిల్లు తున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. వేసవి సెలవుల్లో బదిలీలు, పదోన్నతులు పూర్తి చేసి ప్రత్యక్ష నియ మాకలకు నోటిఫికేషన్ వేయాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయుల సమస్యలపై ప్రభుత్వ విద్యారంగాన్ని పరిరక్షించేందుకు నిరంతరం కృషి చే స్తున్న టీఎస్ యూటీఫ్‌ను ఉపాధ్యాయులు ఆదరించి బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశా ధికారి కే భీమయ్య , జిల్లా కార్యద ర్శిలు గోవిందు, వెంకట్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు వేసవి సెలవుల్లోనే చేపట్టాలి

- రాష్ట్ర ఉపాధ్యక్షులు లక్ష్మణ్

ధన్వాడ : ఉపాధ్యాయ బదిలీలు,పదోన్నతులు వేసవి సెలవుల్లోనే చేపట్టాలని స్వేరో సర్కిల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఇబ్రహీంబాద్ లక్ష్మణ్ అన్నారు. గురువారం ధన్వాడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో లక్ష్మణ్ మాట్లాడుతూ. ఉపాధ్యా యులకు సంబంధించిన బదిలీలు, పదో న్నతుల ప్రక్రియ దాదాపు 30 నుంచి 40 రోజుల వరకు కొనసాగుతుందన్నారు. బదిలీలు ఎ ప్పుడు చేపట్టినా సెలవుల్లో మాత్రమే బదిలీలు చేపట్టేలా ప్రత్యేక జీవోలు తీసుకు రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో చంద్రయ్య,బాల రాజు, వెంకట్రాములు, రాజు, హనుమంతు, వెంకటేష్‌లతో పాటు తదితులు పాల్గొన్నారు.



నేటినుంచి అగ్నిమాపక వారోత్సవాలు

నారాయణపేట టౌన్ : శుక్రవారం నుంచి 20వ తేదీ వరకు వారం రోజుల పాటు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు అగ్నిమాపక ఎస్సై వెంకటయ్య తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని అగ్నిమాపక కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అగ్ని ప్రమాదాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నట్లు వివరించారు.14 ఏప్రిల్ 1944 ముంబైలోని విక్టోరియా సిప్ యార్డులో జరిగిన అగ్నిప్రమాదంలో విధి నిర్వహ ణలో మరణించిన ఫైర్ సిబ్బంది జ్ఞాపకార్థం వారోత్సవాలు నిర్వహి స్తున్నట్లు పేర్కొన్నారు. వీధులలో,కళాశాలలో, విద్యాసంస్థలలో, గ్రామా లలో ప్రజలకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. అగ్ని ప్రమా దం సంభవిస్తే వెంటనే 101 కు ఫోన్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.



కృష్ణానదిపై బ్యారేజ్ నిర్మాణానికి కృషి

- ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి



అలంపూర్ : కృష్ణానదిపై జోగులాంబ బ్యారేజ్ నిర్మాణానికి కృషి చేస్తానని ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామి రెడ్డి అన్నారు. గురువారం అలంపూరు మండ లంలోని గొందిమల్ల గ్రామంలోని కృష్ణనది పుష్కర ఘాట్ నది తీర ప్రాం తంను ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి పరిశీలించారు. ఈ సదర్భంగా ఆయన మాట్లాడుతూ కృష్ణా నదిపై బ్యారేజ్ నిర్మాణం చేస్తే 40 టీఎంసీ ల సాగునీరు ఈ ప్రాంత రైతులకు అందుతుందని పేర్కొన్నారు. వచ్చే ఐదు ఏళ్లల్లో బ్యారేజ్ పూర్తి చేసేందుకు కృషి చేస్తానని సీఎం కేసీఆర్ హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలో 13 నియోజకవర్గాల గెలుపు తర్వాత ముందుగా జూపల్లి కృష్ణారావు కొల్లాపూర్‌లో గెలవాలని సూచించారు. అలంపూర్ నియోజక వర్గంలో ఉన్న అంతర్గత విభేదాలను పక్కనపెట్టి కేసీఆర్ చెప్పిన అభ్యర్థిని గెలిపిస్తామని అన్నారు.

రంజాన్ కిడ్స్ పంపిణీ





ఊట్కూర్ : మండల కేంద్రమైన ఉట్కూరులోని తాహసీల్దార్ కార్యాలయం వద్ద రంజాన్ కేసీఆర్ కిడ్స్(దుస్తులు) ప్రజా ప్రతినిధులు , అధికారులు ముస్లిం సోదరులకు గురువారం పంపిణీ చేశారు. అలాగే మండలంలోని చిన్న పొర్ల గ్రామంలో రంజాన్ సందర్భంగా రంజాన్ కిట్లను బైతుల్ మాల్ అధ్యక్షుడు డాక్టర్ మక్బూల్ పాషా ఆధ్వర్యంలో పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రంజాన్ కిట్లు పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ అశోక్ గౌడ్ తాహసీల్దార్ తిరుపతయ్య, సర్పంచ్ సూర్యప్రకాశ్ రెడ్డి, కో ఆప్షన్ మెంబర్ అబ్దుల్ రహిమాన్ , ఊట్కూర్ ఉప సర్పంచ్ హిబా దు ల్ రహిమాన్ , మాజీ జెడ్పీటీసీ అరవింద్ కుమార్, ముస్లిం పెద్దలు నాసిర్ ఖాన్, డాక్టర్ రహీం భాషా , జమీర్ అల్లి , వివిధ గ్రామాల ముస్లిం పెద్దలు. ఎస్ఎంషకీల్ ఈ ర్షత్, అబ్దుల్ గని ,మహిబలి, అర్ఫత్ తదితరులు పాల్గొన్నారు.

గుండెపోటుతో సర్పంచ్ మృతి

నర్వ : గుండెపోటుతో సర్పంచ్ వెంకటేష్ మృతి చెందిన ఘటన నర్వ మండలంలోని యాంకీ గ్రామంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది. పాతర్చెడ్ గ్రామంలో అత్తవారింటికి జములమ్మదేవత ఉత్సవాల్లో పాల్గొనేందుకు వెళ్లి అక్కడ కార్యక్రమాలు ముగించుకొని కుటుంబ సభ్యులతో కలిసి మాట్లాడు కుంటూ ఒక్కసారిగా కుప్పకూలిపోయాడని బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. భార్య, కుటుంబసభ్యులు హుటాహుటీన మహబూబ్ నగర్ జిల్లా ఆసు పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యంలో మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.

బాధిత కుటుంబానికి పరామర్శ..

గుండెపోటుతో మృతి చెందిన యాంకి సర్పంచ్ వెంకటేష్ కుటుంబాన్ని మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్‌రెడ్డి గురువారం పరామర్శించారు. ఆయన పార్థిహదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సర్పంచ్‌గా గ్రామానికి మంచి పనులు చేయడంతో పాటు గ్రామానికి నిధులు కేటాయించాలని కొట్లాడి తీసుకొని పనులు చేయడం జరిగిందని పేర్కొన్నారు. అలాంటి సర్పంచ్‌ను కోల్పోవడం బాధాకరం అన్నారు. సర్పంచ్ కుటుంబాన్ని వివిధ పార్టీల రాజకీయ నాయకులు, ప్రజా ప్రతినిధులు పరామర్శించి సంతాపం తెలిపారు.